# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*





YOUR Q's & Our A's - P.19

సంగీత మూర్తి త్రయ దినోత్సవం: మార్చి 14, '87
వివరాలు: 5వ పేజీలో

ఉగాది పండుగ: APRIL 4, 1987
వివరాలు 5వ పేజీ

మాండొలిన్ శ్రీనివాస్
April 19, 1987 న్యూజెర్సీలో
JUN 7, 1987 న్యూయార్కులో
వివరాలు: 13వ పేజీలో

రాబోవు కార్యక్రమాలు 11వ పేజీలో.

[redacted]

Non-Profit
Org.
Bulk Rate
US Postage
PAID
[redacted]

To

FEBRUARY 1987

# We May Not Be Legendary Yet . . . But We Will Be.

## WE ARE THE NEW APPLIANCE STORE IN QUEENS THAT OWES YOU EVERYTHING IT KNOWS.

We know which TV, which VCR, which refrigerator and telephone
will make your home or office more enjoyable.
And we can suggest the best to fit your very personal needs—110 or 220.
But most of all, we know the value of prices that are real.

So Step Into

**ATIF**

**ENTERPRISES**

& Choose Your

## WORLD CLASS APPLIANCE TODAY

ASK FOR BABU NARSIAH

70–20 35th Avenue, Jackson Heights, NY 11372
Mon. to Sun. 10:30 to 7:30 All Major Credit Cards Accepted
IN NY CALL: (718) 565–8574
OUT OF NY CALL TOLL FREE: 1–800–331–7503

Specializing in transfer of residence.

మీ ఎలెక్ట్రానిక్ అప్లయన్సెస్ నిమిత్తం సరసమైన ధరలకు
**బాబు నరసయ్యను**
సంప్రదించండి.

# నిచ్చరిత

అతను రోజూ అర్ధరాత్రి ఇంటికి తాగి వస్తాడు. రాగానే భార్యను తంతాడు, తిడ్తాడు. తర్వాత ఆమె చేత వళ్ళు తోమించుకుని స్నానం చేస్తాడు. తిరిగి ఆమెతో ఆట ఆడతాడు. ఆపై బండ నిద్ర పోతాడు. పదింటికి లేచి పెప్పి తిండి తిని ఊరిమీద పడ్తాడు. తిరిగి అర్ధరాత్రే వస్తాడు. వచ్చీరాగానే... యథా ప్రకారం తన్నడం ... తిట్టడం... స్నానం... ఆడు కోవడం!

ఈ చోద్యం మా వీధివారికి, చుట్టు ప్రక్కల వారందరికీ వింతగా ఉంది. వీళ్ళేం మొగుడూపెళ్ళాలురా భగవంతుడా అని వెర్రి వెంగళప్పల్లా మొఖం వేసుకుని చూస్తుంటారు. ఆమె ఎందుకు అతన్ని అలా భరిస్తున్నదో తెలియకుండా పోయింది. ఆ వెధవ ఎందుకు ఆమెను అంత చిత్ర హింస పెడ్తున్నాడో కూడా అర్థం కాకుండా పోయింది. ఇలా ఎంత కాలం ఈ సస్పెన్స్‌లో ఉండాలో అయోమయం అయింది.

అందుకని ఆ వాడ ఆడవారంతా ఒక వైపు, మొగవారనే వారంతా ఒకవైపు చేరి 'రంధ్రాన్వేషణ' సాగించారు.

మొగ గ్రూపులోని ఒక ఆసామికి అతను ఒక చిన్న బారులో బాగా తాగి ప్రక్కవాడితో ప్రేలుతున్న నిజం దొరికింది. అదేమయ్యా అంటే — అతను ఆమెను లేపుకొచ్చాట్ట. ఆమె ఒక పెద్ద ఆసామి మూడో భార్యట. ఆమెను లేపుకొచ్చాట్ట. కావాలనేం కొట్టటం




లేదట. అదెక్కడ తనలాంటి మరొకడు దొరికితే లేచిపోతుందనే భయం తోనే కొడుతున్నాట్ట... తిడుతున్నాట్ట.

ఇకపోతే ఆడ గ్రూపులోని ఒక సి.ఐ.డీ. కారిణి లాక్కొచ్చిన నవ సమాచారం - ఆమె ఎందుకు అతను కొట్టినా, తిట్టినా, ఏం చేసినా భరిస్తుందంటే... ఇంకోడు లేపుకుపోయినా, తను లేచిపోయినా — వాడు ఇంతకంటే ఇంకేం చెయ్యలేడు కనుక — చెయ్యడు కనుక - అని అట!

ఈ రెండు రహస్యాలు తెలిసిన తర్వాత నిజంగా మా వీధి వీధంతా ప్రశాంతంగా ఉన్నది వారి మానాన వారిని వదిలేసి. వారి పిచ్చిగాని వదిలెయ్యక ఏం చేస్తారు?

— ప్రసాదార్కె




అట్టమీది బొమ్మ:
"ఓం. శంభు వుమాపతే:"
చిత్రకారుడు: కృష్ణ వేమూరి
PISCATAWAY, NJ.
FRONT COVER:
MR. KRISHNA VEMURI

ఓం

వందే శంభు ముమాపతిం। సురగురుమ్ వందే జగత్కారణం
వందే పన్నగ భూషణం మృగధరం। వందేపశూనాంపతిం
వందే సూర్య శశాంక.వాహ్నినయనం। వందే ముకుంద ప్రియం
వందే భక్త జనాశ్రయంచ వరదం। వందే శివం శంకరం॥

గౌరీ వల్లభ కామారే। కాలకూట విషాదనా
మాముద్ధరాపదం భోదేహ। త్రిపురఘ్నాన కాంతకా।
హరహర శంభో గిరిజాదంధో। శివశివశంకర భూతపతే॥
గిరిశ మహాపజ్జలధే। రస్మానుద్ధరధీరకృపా జలధే॥





# తెలుగుజ్యోతి

తెలుగుకళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 4 ఫిబ్రవరి 1987 సంచిక: 2

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )
77 Hillcrest Avenue, Morristown, NJ 07960

తెలుగుకళాసమితి

**Board of Trustees**
**1986-1988**

President
Dr. Rama K. Jonnada
(201)267-1764

Vice President
Mr. Ram Ammanamanchi
(718)565-7543

Secretary
Dr. V. Rajarao Bandaru
43 Church Lane
East Brunswick NJ 08816
(201)821-4268

Treasurer
Ms. Nirmala Akkapeddi
(201)267-7424

**Committee Chairpersons**

Cultural
Mr. Chintalpati S. Sastri
(201)390-4037

Educational
Mr. Sankara Rao Polepalli
(201)445-3279

Literary & Public Relations
Dr. K. V. Rao
(718)886-4647

Philanthrophic
Ms. Mangala Gouri Manikonda
(201)297-7422

Social
Ms. Vijayalakshmi Chimmiri
(718)445-6098

*Editor*
Dr. Kidambi Raghunath
1. Woodlake Dr.
Piscataway, NJ 08854
(201)463-0876

We acknowledge with thanks the Editors of Andhra Jyothi Telugu weekly and Wisdom magazines for allowing us to publish material from their magazines.

ED: BOARD: DR. K.V. RAO; DR. K.V.R. CHARY; MR. MAHESH SALADI; MR. LAXMINARAYANA TANGIRALA

## మామాట:

ఇక కార్యక్రమముల సందడి ఎక్కువయినది. ముఖ్యంగా ఈ సంవత్సరం మాండొలిన్ శ్రీనివాస్ అమెరికా పర్యటనను మనం నిర్వహిస్తున్నాం సుమారు 20 స్థలములలో. అంతేగాకుండా ఈ సంవత్సరము మొట్టమొదటిసారిగా "తెలుగు జ్యోతి" సహాయార్థము ఆగష్టు 1, 1987న ఒక పెద్ద ఎత్తు కార్యక్రమము ఏర్పాటు చేయవలయునని, ఇది ప్రతిసంవత్సరమూ నిర్వహింపబడేటట్లు నిర్ణయం తీసుకొనబడినది. మీ అభిప్రాయములు కావాలి. ఈసారి ఒక పెద్ద నాటకము, ఇదేవిధముగా వచ్చే సంవత్సరములో మరో పెద్ద కార్యక్రమము నిర్వహించవచ్చు. జ్యోతి పెద్దగవుతోంది ఖర్చులూ ఎక్కువవుతున్నాయి. మీ సహాయ సహకారములు కావాలి. అందరూ కార్యక్రమములలో పాల్గొనగలరని ఆశిస్తూ.

రామకృష్ణ జొన్నాడ (KRJ)

PLEASE CALL MR. C.S. SASTRY / DR. RAJA RAO BANDARU IF YOU ARE WILLING TO REPRESENT TFAS AT TANA CONF. IN ST. LOUIS, MO in JULY '87. IF YOU WANT TO PRESENT A PROGRAM PLEASE CONTACT US.

## విషయసూచిక ..........INDEX:

1. మామాట ........ 4
2. [illegible] .. కథ ... ప్రసాదారెడ్డి ........ 3
3. సంగీత మూర్తిత్రయ ఉత్సవము ........ 5
4. నిరీక్షణ .. గేయం .. దామోదర్. జి ........ 5
5. కాదనడం కష్టం. కథ .. వసరాల రామకృష్ణరావు ........ 6,7
6. తెలుగు గజల్ .. 2 .. సి. నారాయణరెడ్డి ........ 7
7. [illegible] వినోదం .. బి.వి. పట్టాభిరామ్ ........ 8
8. 20 QUESTIONS ... KV RAO ........ 9
9. దేవులపల్లి ... [illegible] ........ 10,11
10. [illegible] ... దేవులపల్లి ........ 11
11. [illegible] .... కిడాంబి రఘునాథ్ ........ 12
12. HINDU RELIGION ... VENKAT KANUMALLA ........ 12
13. PROBLEM OF THE MONTH ........ 13
14. MANDOLIN SRINIVAS ........ 14,15,16
15. సుందరకాండము .. ఉషశ్రీ ........ 17
16. Application Form ........ 18
17. [illegible] .. కథ .. ఎం. కమల ........ 19
18. YOUR Q's & OUR A's ........ 20
19. [illegible] కాఫీ ... శ్రీ హర్ష ........ 21
20. [illegible] .. కథ .. వడ్లకొండ శివకుమారశర్మ ........ 22
21. శృంగార తరంగిణి .. మాడుగుల ఫణిశర్మ ........ 23
22. WE, THE TELUGUS .. వ్యాసం .. [illegible] ........ 24,25,26,27
23. [illegible] .. కథ ... [illegible] ........ 25
24. [illegible] .. విజయలక్ష్మి రామకృష్ణన్ ........ 26
25. [illegible] .. [illegible] ........ 28,29
26. VASTU SASTRA - TEMPLES .. I. P. NAIDU ........ 29
27. సత్యం .. గేయం .. కె. శివారెడ్డి ........ 30,31
28. MATRIMONIAL ........ 31
29. YOUR TAXES .... DAMA ........ 32
30. కోరిక .. కథ ... వై. రుక్మిణీదేవి ........ 32
31. సెంటిమెంట్ .. కథ ... [illegible] ........ 33
32. ANSWERS TO QUESTIONS ........ 31
33. AWARD WINNERS

*Please Patronize Our Advertisers.........*

ADVERTISERS: ATIF ... 2; JEWELS INDIA ... 3; AIR INDIA ..... 34; DATAGURU ... 7; BANK OF INDIA .. 8; MADRAS SARICENTER ... 9; DELHI PALACE ... 10; CORAL & JADE NOVELTY ... 11; BRASECURITS .. 14; RKVIDEO .. 15; URD ... 15; PAUL RAJAN ... 16; MURTHY MUKRAVILLI .. 16; LAKSHMI PALACE ... 17; NEETMA CORALS ... 17; PRASAD GUDAVALLI .. 18; KRISHNA VEMPATY .. 18; BANK OF BARODA .. 19; RADHIKA S. NAGUBANDI .. 20; VIJAYA RADHAKRISHNA .. 21; DAMA ... 22; SARI EMPORIUM ... 23; ALI ENTERPRISES .. 24; FORTH MARETING .. 25; INDIA BAZAR ... 27; STATE BANK OF INDIA .. 28; SKYLINE .. 29; EQUITABLE .. 31; CENTURY 21 .. 32; LAKSHMI VADAPALLI ... 32; SAPNA SAREES ... 35; SAM & RAJ ... 36

**The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or the Telugu Fine Arts Society.**

THE TELUGU FINE ARTS SOCIETY, INC.
in cooperation with the
TELUGU CULTURAL CENTER

CORDIALLY INVITES YOU TO A GRAND CELEBRATION OF

## SANGEETA MURTHY TRAYA DINOTSAVAM

(IN HONOR OF SARVASRI THYAGARAJA, SYAMA SASTRI, MUTHUSWAMY DIKSHITAR)

**ON MARCH 14, 1987 SATURDAY, AT 9.30 A.M.**
**at FOOD SCIENCES AUDITORIUM, COOK COLLEGE,**
**RUTGERS UNIVERSITY, NEW BRUNSWICK, NJ.**

Program


| | | |
|---|---|---|
| 9.30 - 10.00 am | - | Pooja |
| 10.00 - 11.00 am | - | Group Singing of Kritis of the Trinity |
| 11.00 - 12.00 noon | - | Vocal & Instrumental Music by Children |
| 12.00 - 1.00 pm | - | Lunch |
| 1.00 - 1.45 pm | - | GUEST ARTIST CONCERT (TO BE ANNOUNCED) |
| 1.45 - 4.00 pm | - | Participation by Adults in instrumental and vocal music |

## తెలుగు కళా సమితి
మరియు
## తెలుగు సంస్కృతి కేంద్రం
సమర్పించు
## "సంగీత మూర్తిత్రయ దినోత్సవం"
(సర్వశ్రీ త్యాగరాజ, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితార్) గార్లను సంస్మరిస్తూ


కార్యక్రమం: మార్చి 14, 1987, శనివారం.

| | | |
|---|---|---|
| ఉదయం | 9.30 - 10.00 | : పూజ |
| | 10.00 - 11.00 | : బృందగానం: మూర్తిత్రయ కీర్తనలు |
| | 11.00 - 12.00 | : గాత్ర, వాద్య సంగీతం (పిల్లలకు) |
| మధ్యాహ్నం | 12.00 - 1.00 | : మధ్యాహ్న భోజనము |
| | 1.00 - 1.45 | : కచ్చేరి (ఆహ్వానితులచే) |
| | 1.45 - 4.00 | : గాత్ర, వాద్య సంగీతం (పెద్దలకు) |

(For information on participation till March 7, 1987: Mr. Sankara Rao Polepalli (201) 264-7422; Mr. C.S. Sastry (201) 390-4037; Mrs. Prabha Raghunath (201) 463-0876; Mrs. Amba RAo (718) 463-5472; Dr. Rama K. Jonnada (201) 267-1764; Mrs. Manu Das (201) 463-8832: **ONLY THE KRITIS OF THE TRINITY SHOULD BE PRESENTED.**



DIRECTIONS: New Jersey Turnpike to Exit 9 to Rt.18 North or West to Rt.1 South*-Garden State Parkway to Rt. 1 South*- Rt.287 North or South to Rt.1 South* -*ON RT.1 SOUTH AFTER PASSING SEARS ON THE RIGHT IN NEW BRUNSWICK, NJ TAKE THE College Farm Road EXIT. AT THE YIELD SIGN MAKE RIGH AND AFTER 3/4 MILE MAKE RIGHT INTO THE PARKING LOT. ON RT. 1 NORTH AFTER ROUTE 130 TAKE College Farm Road EXIT. FOLLOW THE ROAD TO THE RIGHT, UNDER RT.1 AND AFTER PASSING SQUIBB ON LEFT MAKE LEFT AT THE YIELD SIGN. AFTER 3/4 MILE MAKE RIGHT INTO PARKING LOT OF THE FOOD SCIENCES BUILDING.



## The Telugu Fine Arts Society, Inc.

CORDIALLY INVITES YOU TO A GRAND CELEBRATION OF

### UGADI CELEBRATIONS

ON APRIL 4, 1987, SATURDAY, AT 3.00 P.M.
AT CONACKAMACK MIDDLE SCHOOL, WITHERSPOON STREET
PISCATAWAY, NEW JERSEY

PROGRAM: A COMEDY PLAY "KALIPURUSHUDU", DANCES MUSIC, ETC. THOSE WHO ARE WILLING TO PARTICIPATE, PLEASE CALL BEFORE MAR.31; MR. C.S. SASTRY (201) 390-4037; MRS. GOWRI MANIKONDA (201) 297-7422 OR MRS. VIJAYALAKSHMI CHIMMIRI: (718) 445-6098. WE NEED YOUTH VOLUNTEERS FOR ORGANIZATION PLEASE CALL THE ABOVE TRUSTEES. (TFAS)

WE ENCOURAGE YOUTH AND CHILDREN PARTICIPATION. COME ONE AND ALL!!!

తెలుగు కళా సమితి ఏప్రిల్ 4, 1987 మధ్యాహ్నం 3 గంటలకు న్యూజెర్సీలోని కనాకమాక్ మిడిల్ స్కూల్, పిస్కాటవే "ప్రభవ ఉగాది" కార్యక్రమమును జరుపబోతున్నది. ఈ కార్యక్రమములో "కలిపురుషుడు" హాస్యనాటిక (శ్రీ ఎర్రగుంట్ల రఘునాథరావు, శ్రీ ఉప్పుజోస్యుల సత్యనారాయణ, శ్రీ ఉప్పుజోస్యుల శ్రీనివాసరావు, శ్రీ తంగిరాల లక్ష్మీనారాయణ, శ్రీ లేడికొండ శివకుమార శర్మ మొదలగు వారిచే) నృత్యములు, గాత్ర, వాద్య సంగీతము, విందు భోజనము మొదలగునవి. పాల్గొనదలచిన వారు: శ్రీ సి. ఎస్. శాస్త్రి (201) 390-4037; శ్రీమతి గౌరి మాణికొండ (201) 297-7422; శ్రీమతి విజయలక్ష్మి చిమ్మిరి (718) 445-6098 గార్లను మార్చి 31 లోపల పిలవండి.

### నిరీక్షణ

ఆ క్షణం
అప్పుడే మేకరక్తాన్ని
తనివి తీరా త్రాగి,
దర్పంగా నిల్చొన్న
పులి కన్నుల్లోని ఎర్ర జీరల్లా
మెరిసిపోతూన్న
ఆ హోటల్ ముందు -
"వెన్నంటిన ఆకలితో
మిన్నంటిన ఆశలతో
కన్నుల్లో కాంక్షలతో
జవరాలి రాక కోసం
జపిస్తున్నాడు
ఓ కాముకుడు"
ఆదే క్షణం —
ఆ ప్రక్కనే —
ఆకలిలోనే —
ఆశలలోనే —
ఎంగిలి విస్తరి కోసం - పరి
తపిస్తున్నాడు — ఓ
అనామకుడు

— దామోదర్. జి.
BLACKWOOD, NJ

# కాదనడం కష్టం

అవసరాల రామకృష్ణారావు



కప్పగంతుల ఆంజనేయశాస్త్రి గారికి ఎనభై అయిదో సంవత్సరం నడుస్తోందంటే ఆయన్ని చూసిన వారెవ్వరికీ నమ్మబుద్ధి వెయ్యదు. నాటికీ నేటికీ పనులు నిర్వహించడంలో ఆయన కున్న స్పీడూ యాక్టివిటీ గమనిస్తే ఇంకా మీసాలు ట్రిమ్ చెయ్యడం నేర్వని ఆయన మనవలికి కూడా తారెత్తిపోతుంది.

చావుకి కూడా ఆయన పేరు చెబితే తావుల్లప్పితే, రోగాలు ఆయన దరిదాపులకి రాడానికి గజగజలాడాయంటే ఆశ్చర్యమేముంది! కళ్లజోడు రావొచ్చు, కర్ర చేతికి తప్పక పోవచ్చు, జర్రున చీది ఎరగని ఆ శరీర తత్వమూ, ఎర్రగా చూస్తే ఎంతటివాణ్ణయినా హడలగొట్టించే ఆ వ్యక్తితత్వమూ— వీటికెలా ఉంటుంది ధోకా?

మార్గం. ఇంటిల్లిపాదిలోనూ ఆరడుగుల ఆయన ఎత్తుకి చేరినవారు లేనట్టే ఆయన ఎత్తిన ఎత్తుని ఎత్తిపెట్టేవారు లేరనుకొనే సమయంలో...

...ముని మనవడి వయసుగల కుర్రాడొకడు శాస్త్రిగారి లోటుపాట్లు అక్కడా ఇక్కడా అనడం ప్రారంభించాడు. అయితే అవి ఇంత వరకు ఆయన చెవిని చేరినట్టులేదు.

మొట్టమొదట్నుంచీ కట్టుబాట్లలో ఉంచాడు గనక ఆ యింటి ఆడంగులకి ఆయన ముందు నోరెత్తే ఛాన్సు ఎప్పుడూ లేదు. మగ వాళ్ల కయినా ఎవరి బలహీనతలు వాళ్ల కున్నాయి. పెద్ద కొడుక్కి పేకాడితేగాని పొద్దు గడవదు:

'పుట్టిన వాళ్ళందరూ బాగుండి పైకొస్తే ఎన్ని కబుర్లయినా చెప్పొచ్చు, పట్టిన పథకాలన్నీ బంగారమై అంతా స్వయంకృషి అని చాటుకోవచ్చు' అనే అభిప్రాయం వారి బంధువుల్లో కొందరికి లేకపోలేదు. అయినా ఆయన కను దమ్ముల్లోకి ఓసారి చూసేసరికి అలా పైకి అనాలనేవారి కోరిక దమ్ముల్లేక ఎక్కడికక్కడే దుమ్ములో కలసిపోతుంది!

పాతిక మంది కుటుంబ సభ్యులకి పాతికేళ్ల పై మాటగా ఆయన చెప్పిందే వేదం, చూపిందే

మూడో మనవడు చెయిన్ స్మోకరు. బ్రహ్మచారిగా ఉండిపోయి శాస్త్రిగారి పనులు దగ్గిరుండి చక్కబెట్టే తమ్ముడి కొడుక్కి ముక్కు పేసు కొందే నిద్రపట్టదు. ఇలాంటివి ఉన్నవాళ్లకి ఇవి లేని వాళ్లమీద కపటభక్తి సహజం. భక్తోభయమో తను రైటనుకున్నది అక్షరాలా ఆచరణలో పెట్టడమే శాస్త్రిగారి ఆశయం. పెద్దగా పాటు పడ

---

మన తెలుగు కళాసమితి, ఆంధ్రజ్యోతి వార పత్రిక కలిసి ఈ సంవత్సరం కూడా "1987 ఉగాది మినీ కథల పోటీ" నిర్వహిస్తున్నది. మొత్తం 12 బహుమతులు, 6 కన్సొలేషన్ బహుమతులను ఇస్తారు. ఇవేగాక 12 కార్టూన్లకూ బహుమతులనిస్తుంది. మొత్తం $500 ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భమున మీ విరాళాలను మన కోశాధికారిణికి పంపించండి! Mrs. Nirmala Akkapeddi. 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone (201) 267-7424

కుండా నీడపాటున బతుకులు వెళ్లిపోడమే ఆ యింటి మగవాళ్ల కోరిక. ఆయన ఏకఛత్రాధిపత్యం ఇంతకాలం సాగడానికి వారి బాధ్యత కూడా తక్కువేం కాదు మరి!

ఈ మెతక సరుకులోకి మెరుపుదాడిలా ప్రవేశించిన మెరిక పేరు శివం. మొన్నటి ఎలక్షన్లకి ఓటు హక్కు వచ్చిన వయసు వాడిది. ఢిల్లీలో చదువుకుంటూ ముత్తాతగార్ని స్టడీ చెయ్యడానికి శలవలకి వచ్చాడు.

'అందర్లా చాటున గాక ఎదురుగా సిగరెట్లు తాగి ముత్తాత మొహాన్నే పొగవదులుతాడు, హవాయ్ స్లిప్పర్స్‌తో ఇల్లంతా తిరుగుతాడు, ఇరవైఅయిదు రూపాయిలు కట్టి తన పేరు చివరి 'శాస్త్రి' తెగ్గొట్టించుకున్నానని చెబుతాడు... యిలాటివేగా చేస్తాడు' అని శివం గురించి విన్నవాళ్లంతా అనుకున్నారుగాని అలాటివి ఒక్కటైనా చెయ్యలేదు! పైగా ఆయన డికాక్షను కాఫీ అయినా పుచ్చుకుంటారేమో గాని వాడు వక్కపొడి అయినా వేసుకున్నట్లు కనపడదు.

"మీ ముత్తాతగారి జీవిత చరిత్రగాని రాస్తావా ఏం రా?" అని అడిగింది శాస్త్రిగారి భార్య వాడొచ్చిన వారానికి కాబోలు. "రాయా లనే ఉందండీ, ఎందుకో తెలుసా? అలాంటి పొరపాటు నాయకత్వం మరెవరూ వహించకుండా". ఈ మాట శివం హాలులో నిలబడి గట్టిగా అన్నాడేమో ఎక్కడి వాళ్లక్కడ పనులు మానేసి అక్కడ పోగయిపోయారు. నిరంకుశానికి జవాబుగా ఏ చిన్న విప్లవకారుడు దొరికినా ఆ వీపు వెనక చేరడం 'మంద' బుద్ధి ముఖ్య లక్షణం కదా! ఆ వేళకి శాస్త్రిగారు ఇంట్లో లేరనుకోడం వారికాపాటి ధైర్యాన్నయినా ప్రసాదించింది. శివం కొనసాగించాడు:

"కొన్ని దశాబ్దాల నుంచి తాతగారు దేన్నయినా తన దృష్టినుంచే పరిశీలించి పరిష్కరించడం చేస్తున్నారు. బద్ధకస్తులూ భోగలాలసులూ అయిన కుటుంబ సభ్యులు ఆ మనస్థయిర్యాన్ని తమ స్వార్థానికి అనువుగా మల కున్నారు. తాతగారు దాన్ని తమ నాయకత్వాన్ని గౌరవించడంగా, తమ పెద్దరికాన్ని మన్నించడంగా అర్థం చేసుకున్నారు. తమ ఏలుబడి మరింత సంకుచితంగా రూపు దిద్దుకున్నారు. ఇంట్లో అయినా రాష్ట్రంలో అయినా దేశంలో అయినా హీరో వర్షిప్ ఉంటే నీరోలు వర్థిల్లక మానరు. తాతగారిది చాలా మంచి ఆరోగ్యం గనక ఎవరికే రోగం వచ్చినా 'ఏదో తినే ఉంటారు, భరించండి' అంటారు. ఆయన్ది చాలా జాగ్రత్త గనక ఎవరింట్లో ఏ దొంగతనం జరిగినా 'అశ్రద్ధగా ఉంటే ఏమవుతుంది, అనుభవించండి' అంటారు. వీటన్నిటినీ మించి ఈ వారంలో నేను ఆయన్లో ఓ ప్రత్యేకత చూశా......"

నిజానికి ఊపిరి బిగబెట్టుకు వింటున్న ఆ యింటి జనంతో పాటు శివం చూడనిది ఒకటుంది! చడీ చప్పుడూ లేకుండా చాటున నిలబడి శాస్త్రిగారు ఆ చుట్టు పక్కలే ఉండి వినడం!!

"ఓ ఉదాహరణ యిస్తే నే చెప్పేది యింకా మీకు సులువుగా బోధపడుతుంది. ఇప్పుడొస్తున్నాయి చూడండి, గ్రైండర్, కుకర్, గాస్‌స్టవ్, ఫ్రిజ్ ఇలాంటి వంటింటి సులభసాధనాలు పల్లెటూళ్లో సహా ఇవిప్పుడు వాడుతున్నారు. ఇంకా యివిక్కడ చేరలేదంటే ఆయన మనస్తత్వమే కారణం. తాతగారు తన జీవితంలో ఎంతో కష్టపడి పైకొచ్చారు. ఇంకో అంత కష్టపడి ఇంత ఆస్తిని నిలబెట్టుకొచ్చారు. ఇప్పటికీ ఎంతో కష్టంతో ఇంత పెద్ద సంసారాన్ని ఒక్క చేతిన ఈడ్చుకొస్తున్నానని విశ్వసిస్తు న్నారు. అందుకనే కష్టపడందే లభించే ఫలితాలు, అంటే 'తేలిక సాధనాలు' ఆయన ఆమోదించలేదు. సులభంగా జరిగిపోయేదేదీ ఆయనకి నచ్చదు. పెద్ద మామయ్య పెళ్లికి ఏమైందిట! ఉన్న ఊళ్లో హాయిగా కన్ను కలిగినట్టు పెళ్లి చేస్తానని కన్యాదాత మొత్తుకుంటే యూమని విన్నారా! రెండొంద ల మందినీ తిరపతికి నడిపించారు. తిరిగొచ్చేసరికి సగంమందికి జ్వరాలుట. అక్కడికి గాని ఆయనకి పెళ్లైనట్టు ఉండదు!"

"ఒరి డిప్పకాయ్! హనుమంతుడి దగ్గరా కుప్పిగంతులు?" అంటూ ఇక ఉండలేక శాస్త్రిగారు వెనకనుంచి శివం జబ్బ చరిచారు. ఎక్కడి వాళ్లక్కడ చల్లగా సద్దుకున్నారుగాని శివం చెక్కు చెదరలేదు. పైగా యిటు తిరిగి యిలా జవాబు చెప్పాడు:

"నియమాలూ నీతులూ కాలాన్నిబట్టి మారక తప్పదు తాతయ్యా! నోటి మాటకాదు, రుజువు కూడా ఉంది, కావలిస్తే చూడు. నిన్ను నమ్మి కిమ్మనకుండా పడి ఉన్నారను కుంటున్నావే నీ నాయకత్వంలోని యీ యింటి జనం, మరి నీకు వ్యతిరేకంగా నేను చెబుతూంటే, ఇంత సేపూ అంత ఆసక్తితో విన్నారేం!"

## తెలుగు గజల్-2



ఆత్మలను పలికించేదే
అసలైన భాష.
ఆ విలువ కరువై పోతే
అది కంఠశోష.


వేదం ఖురాను బైబిల్
వీధిలోన పడతాయా?
మతమేదైనా ఒక టేలే
ప్రతీ మనిషి శ్వాస.

అవినీతికి పట్టం కట్టి
అభ్యుదయం పూడ్చిన జాతీ!
ఇకనైనా కళ్ళు నులుముకో
ఇది రక్తఘోష.

నానాటికి ఏమీ పతనం
నాలో ఒక తీరని మధనం.
ప్రభుత్వాలు ఏమైతేమి
పైసాపై ధ్యాస.

తల నెరిసిపోతే దిగులు
తను పూరిపోతే దిగులు.
అది దిగులు కాదు 'సినారే'
తుది జీవితాశ.

డాక్టర్ సి. నారాయణరెడ్డి




WE DELIVER THE BEST
IN THE BUSINESS!
Hayes IBM HERCULES
SPECIAL SALE ON DEMO UNITS
LATEST IBM-PC AT IN STOCK
EPSON jr. PGS apple AMDEK COMPAQ
QUADRAM CORPORATION
(Our prices are the lowest in New York)
OKIDATA WANG
DON'T COMPROMISE: COME TO THE SPECIALISTS!
We Will Write Programs To Meet Your Business Needs.
PERIPHERALS: • MONITORS — all brands • PRINTERS • DISK DRIVES • MODEMS
SOFTWARE: • ACCOUNTING • EDUCATIONAL • MEDICAL • GAMES • TRAVEL AGENCY
DATAGURU
75-23 Broadway, Elmhurst, N.Y. 11373 (718) IBM-6100

# మాయా వినోదం — MAGIC — శ్రీ బి.వి. పట్టాభిరామ్

## ఆడవారి వయస్సు కనుగొనే రహస్యం

ఆడవారి వయస్సు, మగవారి జీతము అడగకూడదని పెద్దలంటారు. మగవాడి జీతం ఆఫీసుకి వెళ్ళి తెలుసుకోవచ్చు. మెజీషియన్లు తప్ప ఆడదాని వయసు తెలుసుకోడానికి ఎవరూ ఏ ఉపాయాలూ కనిపెట్టలేదు.

ఇక్కడ ఉన్న పట్టికలో 7 భాగాలు ఉన్నాయి. ఒక్కొక్క దానిలో కొన్ని అంకెలు వేసివున్నాయి. ఇపుడు వీటిని యథాతథంగా పోస్టుకార్డు సైజులో ఉండే కార్డులమీద ఎక్కించి దగ్గర వుంచుకోండి. ప్రదర్శన ప్రారంభించి ప్రదర్శకులలో వున్న ఓ మహిళామణిని వారి వయస్సు అడగండి. వారు చెప్పడానికి సందేహిస్తారు. అప్పుడు వారికి ఈ కార్డులను ఇవ్వండి. ఇచ్చి వారితో "మీరు మీ వయసును నాకు చెప్పవద్దు. కాని, వీటిలో ఏయే కార్డులలో మీ వయస్సు ఉందో చూసుకుని ఆ కార్డులను నాకు ఇవ్వండి" అని చెప్పండి. వారు ఆ విధంగా చూసుకొని ఆ కార్డులను మీకు ఇస్తారు. మీరు వాటిని నుదుటిమీద ఒకసారి ఉంచుకొని వారి వయస్సు చెప్పి అందరినీ ఆశ్చర్యపరచండి.

ఈ అంశం ఎంతో సులువుగా చేయవచ్చు. ప్రతి కార్డులోనూ మొదలయ్యే మొదటి అంకెలోనే అసలు రహస్యం ఉంది. దీనిని 'కీ' నెంబరుగా గుర్తుంచుకోవాలి. వారుచూచి ఇచ్చిన కార్డులోని కీ నంబర్లు కూడగా వచ్చిన సంఖ్యే వారి వయస్సు.

ఉదాహరణకి ఒక స్త్రీ వయస్సు 26 సంవత్సరాలనుకోండి. ఆ అంకె ఏ కార్డులలో వుందో చెప్పమనండి. ఆ అంకె 1, 3, 6 నెంబరు కార్డులలో ఉంటుంది. ఆ కార్డులలోని కీ నెంబర్లు 2, 8, 16. ఈ మూడు కీ నెంబర్లు కలిపితే 26 వస్తుంది. అంటే ఆవిడ వయస్సు 26 సంవత్సరాలన్నమాట. ఇలా సరిచూసుకోవాలి. ఈ కార్డుల ఆధారంగా వారి వయస్సుతోపాటు పిల్లలెంతమంది, పెళ్ళయి ఎంతకాలమయింది లాంటి రహస్యాలు కూడా చెప్పవచ్చు. అయితే ప్రతి చిన్నప్రశ్నకీ వేరువేరుగా అడిగి ఆ అంకె ఏ కార్డుల్లో వుందో చూసుకోవాలి.

| | | | | |
|---|---|---|---|---|
| 2 | 22 | 42 | 62 | 82 |
| 3 | 23 | 43 | 63 | 83 |
| 6 | 26 | 46 | 66 | 86 |
| 7 | 27 | 47 | 67 | 87 |
| 10 | 30 | 50 | 70 | 90 |
| 11 | 31 | 51 | 71 | 91 |
| 14 | 34 | 54 | 74 | 94 |
| 15 | 35 | 55 | 75 | 95 |
| 18 | 38 | 58 | 78 | 98 |
| 19 | 39 | 59 | 79 | 99 |

| | | | | |
|---|---|---|---|---|
| 1 | 21 | 41 | 61 | 81 |
| 3 | 23 | 43 | 63 | 83 |
| 5 | 25 | 45 | 65 | 85 |
| 7 | 27 | 47 | 67 | 87 |
| 9 | 29 | 49 | 69 | 89 |
| 11 | 31 | 51 | 71 | 91 |
| 13 | 33 | 53 | 73 | 93 |
| 15 | 35 | 55 | 75 | 95 |
| 17 | 37 | 57 | 77 | 97 |
| 19 | 39 | 59 | 79 | 99 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 8 | 24 | 40 | 56 | 72 | 88 |
| 9 | 25 | 41 | 57 | 73 | 89 |
| 10 | 26 | 42 | 58 | 74 | 90 |
| 11 | 27 | 43 | 59 | 75 | 91 |
| 12 | 28 | 44 | 60 | 76 | 92 |
| 13 | 29 | 45 | 61 | 77 | 93 |
| 14 | 30 | 46 | 62 | 78 | 94 |
| 15 | 31 | 47 | 63 | 79 | 95 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 4 | 15 | 30 | 45 | 60 | 71 | 86 |
| 5 | 20 | 31 | 46 | 61 | 76 | 87 |
| 6 | 21 | 36 | 47 | 62 | 77 | 92 |
| 7 | 22 | 37 | 52 | 63 | 78 | 93 |
| 12 | 23 | 38 | 53 | 68 | 79 | 94 |
| 13 | 28 | 39 | 54 | 69 | 84 | 95 |
| 14 | 29 | 44 | 55 | 70 | 85 | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 16 | 24 | 48 | 56 | 80 | 88 |
| 17 | 25 | 49 | 57 | 81 | 89 |
| 18 | 26 | 50 | 58 | 82 | 90 |
| 19 | 27 | 51 | 59 | 83 | 91 |
| 20 | 28 | 52 | 60 | 84 | 92 |
| 21 | 29 | 53 | 61 | 85 | 93 |
| 22 | 30 | 54 | 62 | 86 | 94 |
| 23 | 31 | 55 | 63 | 87 | 95 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 64 | 70 | 76 | 82 | 88 | 94 |
| 65 | 71 | 77 | 83 | 89 | 95 |
| 66 | 72 | 78 | 84 | 90 | 96 |
| 67 | 73 | 79 | 85 | 91 | 97 |
| 68 | 74 | 80 | 86 | 92 | 98 |
| 69 | 75 | 81 | 87 | 93 | 99 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 32 | 38 | 44 | 50 | 56 | 62 |
| 33 | 39 | 45 | 51 | 57 | 63 |
| 34 | 40 | 46 | 52 | 58 | 96 |
| 35 | 41 | 47 | 53 | 59 | 97 |
| 36 | 42 | 48 | 54 | 60 | 98 |
| 37 | 43 | 49 | 55 | 61 | 99 |

మీరు సమాధానం చెప్పేటప్పుడే వారు ఫలానా కార్డులో ఆ సంఖ్య ఉన్నదని చెప్పి ఆ కార్డులు మనకు ఇచ్చినప్పుడే కీ నెంబర్లు కూడుకోవడం చేసేసుకోవాలి. లేకపోతే వాళ్ళకి మీ ప్లాను తెలిసిపోయే అవకాశముంది. ●

---

బస్సులో సుబ్బారావు ప్రక్క సీట్లో ఒక ముసలమ్మ వచ్చి కూర్చుంది.

"మగవాళ్ళ ప్రక్కన ఆడవాళ్ళు కూర్చోకూడదు" అన్నాడు సుబ్బారావు.

"ముసలిదాన్ని నాయనా" అంది ముసలమ్మ.

"అందుకే నేను వద్దంది" అన్నాడు సుబ్బారావు.

---

ఇద్దరు స్నేహితుల సంభాషణ

గోపి : అన్నిటికంటే ఏ కాడు స్పీడుగా పోతుందిరా ?

రాము : పుకారు !

—కె. పి. రామసుబ్బయ్య. మైదుకూరు

◉

ఒక స్త్రీకి ఒకే కాన్పులో పది మంది పుట్టారన్న వార్త తెలుసుకుని ఒక విలేకరి ఆస్పత్రికెళ్ళి ఆమె భర్త కుచేలరావుని ఇంటర్వ్యూ చేశాడు.

"పోయిన సంవత్సరం ఇదే ఊళ్ళో ఒకావిడ తొమ్మిదిమంది పిల్లల్ని ఒకే కాన్పులో కని రికార్డు సృష్టించింది. మీ ఆవిడ ఆ రికార్డుని బ్రేక్ చేసింది. కంగ్రాచ్యులేషన్స్" అభినందించాడు విలేకరి.

"ఆ పాత రికార్డ్ కూడా మా ఆవిడదే. తన రికార్డును తనే బద్దలు కొట్టుకుంది" నీరసంగా అన్నాడు కుచేలరావ్.

◉

గుంటూరు బ్రాడీపేటలో వున్న ఒక బ్యూటీ క్లినిక్ ముందున్న బోర్డు:

"మహిళా బ్యూటీ పార్లర్"

—స్త్రీలకు మాత్రమే

—పద్మనాభరావు కళ్యాణం. గుంటూరు

◉

## ప్యాసింజరు

ఆసామి: రిక్షా ఇంకా జోరుగా పోనివ్వు. బండికి టైం అయిపోతుంది.

రిక్షావాడు : అంత కంగారు పడిపోతున్నావేం. ఏ బండికి వెళ్లాలి బాబూ !?

ఆసామి: ప్యాసింజరు బండికి వెళ్లాలి.

రిక్షావాడు: ఇదికూడా ప్యాసింజరు బండే బాబూ, ఇంకా జోరుగా పోదు.

—ఎ. గోవిందరాజులు. బరగ్‌పూర్


We are an international bank with a large network of Branches in India and 26 overseas offices in key financial centres in 11 countries including at Manhattan, New York and San Francisco, California, in U.S.A. We offer a range of comprehensive banking facilities including:

*With the best compliments of*

**Bank of India**

(A Government of India Undertaking)

**It is the quality of service that makes the difference.**

- ◇ **Checking and Savings Accounts (at New York Branch)**
- ◇ **Certificates of Deposit including Euro dollar deposits**
- ◇ **Remittance Facilities**
- ◇ **Support and assistance for promotion of trade, investment, joint venture industries etc., in India and abroad.**

**NEW YORK BRANCH**
Member: FDIC
277 Park Avenue
New York, N.Y. 10172
Telephone: (212) 753-6100

**SAN FRANCISCO AGENCY**
417 Montgomery Street
Suite #1000
San Francisco, California 94104
Telephone: (415) 926-6326

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, every month 20 questions will be asked and ansers provided elsewhere in this issue. This month the subject is about religions of world.

1. Name the world's largest 9 religions.
2. Which is the only major religion which has no 'founder' ?
3. Which is the most common religion of north Africa ?
4. Which is the commonest religion of China ?
5. Which religion has many gods and goddesses like Hinduism ?
6. What is meant by 'Islam' ?
7. Which religion has 4 million followers and yet, only 39 temples ?
8. When and where was Judaism started ?
9. Until 1978, which religion did not allow 'black' priests ?
10. Are there Buddists in USA ?
11. Are there followers of Judaism in India ?
12. Which is the 2nd commonest religion of Sri Lanka ?
13. When did the caste system come into existance in India ?
14. Which country has the maximum number of sculptures of Buddha ?
15. Who built the sacred city of Amritsar ?
16. Which emperor/king tried to spread Hinduism beyond India ?
17. Name the 4th commonest religion in India.
18. Name the founder of Sikhism and how did it start and when ?
19. Which country has the 'biggest' Buddha statue ?
20. When and why did religions start ?

Answers on page no. 33 .....

****************************************

**telugu fine arts society and andhra jyothi weekly are conducting a short story competition on the occasion of ugadi, 1987. we are conducting these competitions for the last three years. 12 frist prizes of Rs. 300 and 6 consolations prizes of Rs. 150 will be awarded. in addition 12 prizes for the cartoons will also be awarded. We very much appreciate your donations for this enormously popular contest. Please mail checks to our treasurer. THANKS!**


# MADRAS SARI CENTER INC.

35-62 73rd Street, Jackson Hts., NY 11372

TELEPHONE: (718) 565-1202

By

**PADMINI KRISHNAMURTHY**

*Stockist in:*

- Kanchipuram & Dharmavaram Sarees
- Beautiful Japanese Polyester Sarees
- Corals, Jade, Pearls, Crystals etc.
- 24K Gold Coins, Bars, Bangles & Chains
- 22K Gold Jewellery—All Kinds

(Next to Udupi Restaurant)

# భావకవితా సౌరభాల సిరిమల్లి దేవులపల్లి

"ఆకులో ఆకునై పూవులో పూవునై
కొమ్మలో కొమ్మనై నునులేత రెమ్మనై
ఈ యడవి దాగిపోనా-ఎట్లైన
నిచటనే యాగిపోనా?..."

అని ఆలాపించాడు అరవై ఏళ్ళ క్రితం కృష్ణశాస్త్రి. ఇది కృష్ణశాస్త్రి ప్రథమ కృతి 'కృష్ణపక్షం'కు నాందీ గీతం. అలా అన్నాడే కానీ...ఈ అడవిలో భౌతికంగా దాగలేక, యిచటనే ఆగలేక ఆరేళ్ళ క్రితం ఆయన నిష్క్రమణ చేశాడు. కృష్ణశాస్త్రి మన మధ్య నుండి భౌతికంగా నిష్క్రమించినా...శబ్ద మహోత్మ్యం, రంగు రుచి, వాసన సంతరించుకున్న ఆయన సాహిత్యం మాత్రం మన మధ్యనే దాగి పోయింది. ఆంధ్ర పాఠక హృదయాంతర సీమలలో శాశ్వతంగా ఆగిపోయింది. జీవలక్షణం గల కృష్ణశాస్త్రి సాహిత్యం మృత్యుంజయి.

శివశంకర స్వామివారి 'సింహావలోకనము'లో సుమారుః అరవై సంవత్సరాల క్రితం కృష్ణశాస్త్రి 'కృష్ణ పక్షము' ప్రచురించారు. అందులోని "భావకవితా సౌరభం పాఠకులగుండెల్నిస్పృశించి పరిమళ భరితం చేసింది. అందుకే ప్రథమ కృతితోనే కృష్ణశాస్త్రికి నవ్యాంధ్ర సాహిత్య ప్రపంచంలో గొప్పకీర్తి వచ్చింది. శబ్ద సౌందర్యాన్ని సంపూర్ణంగా సంతరించుకున్న కావ్యం కృష్ణపక్షం. "ఏల ప్రేమింతును?" అని ప్రశ్నించుకుని "సౌరభము లేల చిమ్ము పుష్పవ్రజంబు, చంద్రికల నేల వెదజల్లు చందమామ?" అంటూ జీవులకు ప్రేమః సహజమైన ప్రవృత్తి అని బదులు చెప్పుకున్నాడు కృష్ణశాస్త్రి. "పక్షినయ్యేద చిన్ని ఋక్షినయ్యేద, మధుప మయ్యేద చందమామ నయ్యేద" అని "నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు" అంటూ స్వేచ్ఛాగానం ఆలపించాడు.


"దిగిరాను దిగిరాను దివి నుంచి భువికి" అన్న కృష్ణశాస్త్రి భూలోక ప్రవాసము కోసం దివి నుంచి భువికి దిగి వచ్చేశాడు. ఈ భూలోకం నుండి "అగమ్య తమస్వినీ గర్భకుహరాల"లోకి అదృశ్యమై పోయిన ప్రేయసికై నిర్విరామంగా 'ప్రతి నిశీథం'లోనూ శూన్య హృదయంలోకి చూసుకుంటూ ఓ చెలీ యని క్రుంగి క్రుంగి యేడ్చాడు కృష్ణశాస్త్రి.

అందుకే "ఏను మరణించుచున్నాను ఇటు నశించు నా కొరకు చెమ్మగిలునయనమ్ము లేదు" అంటూ కృష్ణశాస్త్రి క్రుంగిపోయాడు. రసోత్పాదన శక్తిగల పై పంక్తుల్ని పఠిస్తుంటే సానుభూతితో పాఠకుల హృదయాలు ద్రవించక మానవు. తనకు తానే మరణ శయ్యను పరుచుకుని, తనకు తానే వీడ్కోలుపు విన్పించుకుని మరణోద్యుక్తుడైన కవిని యింతలో "మూగ కనులు మోయలేని చూపులతో"నూ "మోయలేని నీ రవగళమున చలించు కోరికతో"నూ నీడవోలె ఎవరో నింగి నుండి పలకరించారు. చితి పేర్చుకోవడం, ఎవరో పిలవడం యివన్నీ కవియొక్క స్వప్నానుభూతులు మాత్రమే. కరుణ రసానికి పట్టం కట్టిన కావ్యం ప్రవాసము. ఇందులోని కావ్యవస్తువు క్రమ వికాసం పొందడంతో పాటు తగిన శిల్పాన్ని కూడా సంతరించుకోవడం విశేషం. కృష్ణపక్షంలో కవి వేదనాగ్నికణాలు రాజుకుని ప్రవాసంలో అవి జ్వాలలై ప్రజ్వలించాయి.

కృష్ణశాస్త్రి ఊహాప్రేయసి 'ఊర్వశి'. భావ కవితా సౌరభాల్ని ఉధృతంగా వెదజల్లిన కావ్య కుసుమం ఊర్వశి. తను ఆశించిన ప్రేమ, ఆదర్శమయిన సౌందర్యం ఈ లోకంలో అలభ్యమని గ్రహించిన కృష్ణశాస్త్రి అలౌకిక సౌందర్య మూర్తిగా ఊర్వశికి ఊపిరి పోశాడు. ఆమెను స్వర్గమర్త్యములకు స్వర్ణసేతువు రచించిన సౌందర్య దీధితిగా కవి తీర్చిదిద్దుకున్నాడు. "తొలి వియోగిని నేనె, తొలి ప్రేయసిని నేనె. ఆనాటి కీనాటి కేను నీ దాననే!" అంటూ ఊర్వశి కవితో తనకు గల ప్రగాఢానుబంధాన్ని ప్రకటించింది. కవి యొక్క 'వలపు టింటి ప్రాంగణములో'నికి ప్రవేశించింది. ఆమె ప్రవేశంతో 'ముదుసలి నిరాశలు' కవికి తుది వీడు కొలుపు చెప్పాయి.

**ఫిబ్రవరి 25**
**దేవులపల్లి కృష్ణశాస్త్రి వర్ధంతి**

దేవులపల్లివారిలోని ప్రతిభా సంపదనూ, ఆయన రచనా వైవిధ్యాన్ని, శబ్ద సౌందర్యాన్ని, భావనాశక్తిని ఆంధ్ర పాఠకుల కళ్ళ ముందుకు మోసుకు వచ్చిన కావ్యం 'పల్లకీ'. భావకవులలో ఒక విశిష్టమైన స్థానాన్ని ఆక్రమించుకున్న కృష్ణశాస్త్రిబహుముఖ ప్రజ్ఞకు పల్లకీ చక్కని నిదర్శనం. "ప్రణయవల్లకి పల్లకీ ప్రసవభరవ, సంతవల్లిక పల్లకీ శక్రచాప, వక్రరేఖ పల్లకీ మధుస్వప్న శాఖ పల్లకీ!".యిందులోని ప్రతిపదం కృష్ణశాస్త్రి యొక్క అపూర్వ భావ చిత్రానికి చక్కటి తార్కాణం. ఆధ్యాత్మిక భావ సౌరభాలతో నిండిన ఈ గేయ కుసుమం ఈ సంపుటానికి మకుటం లాంటిది. ఈ సంపుటికి 'పల్లకీ' అని నామకరణం చేయడంలో కృష్ణశాస్త్రి ఉద్దేశ్యం కూడా యిదేనేమో. సౌకుమార్య, మాధుర్య భావకృతులను ధ్వనింపచేసిన కృష్ణ శాస్త్రి కంఠం హఠాత్తుగా ఒక దుర్ముహూర్తంలో మూగబోవడం... ఆధు



నిక తెలుగు సాహిత్యానికి నిజంగా ఒక విముక్తి లేని శాపం. ఆ తర్వాత కవిగారి చెయ్యే నోరైంది." "తాపసి మౌనమ్మైన తారక మాట, తీవియ మౌనమ్మైన పూవే మాట" అంటూ మాటకి, మౌనానికి మధ్య గల సంబంధాన్ని కృష్ణశాస్త్రి స్వీయానుభూతితో వ్యాఖ్యానిం చారు.

కృష్ణపక్షము, ప్రవాసము, ఊర్వశి, పల్లకీ మొదలైన పద్యకృతులను, మహతి, మేఘమాల, తిరుప్పావు, కన్నీరు, గీతావళి మొదలైన గేయ కృతులను, ధనుర్దాసు, శర్మిష్ఠ వంటి సంగీత నాటికలను, బహుకాల దర్శనం, మైలురాయివంటి వచన నాటికలను, మరెన్నో కథా వాఙ్మయ, రేఖా చిత్రాలను, స్మృతులను, భక్తి గీతాలను, వ్యాసాలను, పీఠికలను ఆంధ్ర పాఠకలోకానికి ప్రసాదించిన కృష్ణశాస్త్రి నిజంగా ఒక సాహిత్య సాగరం. ప్రతిభా వ్యుత్పత్తులను సముచిత ప్రమాణంలో జీర్ణించుకుని రచనలు చేసిన భావకవులలో అగ్రతాంబూలం కృష్ణశాస్త్రిదే. సాహిత్య విమర్శలోనూ కళాత్మక దృష్టిని ప్రసరించడం కృష్ణశాస్త్రి ప్రత్యేకత. కేవలం వేషధారణలోనే గాక పద్యరచనలోనూ, పద్య పఠనంలోనూ యువభావ కవులకు , భావి కవులకు కృష్ణశాస్త్రి మార్గదర్శకుడయ్యాడు. అభ్యుదయ కవితా పితామహుడైన శ్రీ శ్రీ కూడా ప్రారంభదశలో పద్యరచనలో దేవులపల్లివారి ప్రభావం నుండి తప్పించుకోలేక పోయాడు.

భావకవితా కేదారంలో బంగారు పంటలను పుష్కలంగా పండించిన కృషీవలుడు కృష్ణశాస్త్రి. ఏ పాఠకుడికైనా పదలాలిత్యం, మాధుర్యం, జిగి, జీవం, విరుపులు, గడుసరి మాటలు, సొగసరి నడకలు కావాలనుకున్నట్టయితే రసమయ అనుభూతుల్ని, సాహిత్య కిసలయ సౌకుమార్యాన్ని చవి చూసి, రసానందాన్ని పొందాలనుకుంటే...నిస్సందేహంగా కృష్ణశాస్త్రి భావకవితా సుమాల్ని ఒక్కసారి ఆఘ్రాణిస్తే చాలు. కృష్ణశాస్త్రి కవిత్వం అంత ప్రతిభావంతమైనది. కనుకనే విశ్వనాథ వారు కూడా "భావకవిత్వం రాయగల వాడొక్కడే, అతని పేరు కృష్ణశాస్త్రి" అనగలిగాడు. తెలుగు సాహిత్యాన్ని తన రచనలతో సుసంపన్నం చేసిన ఈ కవి ఒక కృష్ణపక్షపు సమయంలో ఆరుసంవత్సరాల క్రితం హఠాత్తుగా పరలోక ప్రవాసము చేయడానికి దివి నుంచి దిగి వచ్చిన పల్లకీ నెక్కి, ఆంధ్రదేశపు గుండెలలో వేదనను కుక్కి అమరలోకానికి వెళ్ళిపోయాడు. ఉవ్విళ్లూరే ఊర్వశిని పలకరించే వుంటాడు. అమరలోక కవి పరిషత్తులో అగ్రపీఠాన్ని అలంకరించే వుంటాడు. కానీ... యిక్కడ ఈ ఇలాతలంపై పూవు పూవులోని ప్రతి రేకు, కొమ్మ కొమ్మలోని ప్రతి ఆకు కుమిలి కుమిలి విలపిస్తున్నాయి—తమ శిరీష కోమల మనస్వికోసం.

—వీరపల్లె వీణావాణి

### ఆమె కన్నులు : కృష్ణశాస్త్రి

ఆమె కన్నులలో ననంతాంబరంపు
నీలినీడలు కలవు;

వినిర్మలాంబు
పూరగంభీరశాంతకాసారచిత్ర
హృదయములలోని గాటంపునిదురచాయ
లందు నెడనెడ గ్రమ్ము;

సంధ్యావసాన
సమయమున నీపపాదపశాఖికాగ్ర
పత్రకుటిలమార్గములలోపల వసించు
ఇరుల గుసగుసల్ వానిలో నిపుడు నపుడు
వినబడుచునుండు;

మరికొన్ని వేళలందు
వానకారుమబ్బుల మెయివన్నె వెనుక
దాగు బాష్పమ్ము లామె నేత్రములలోన
దొంచుచుండును;

ఎదియొ అపూర్వమధుర
రక్తి స్ఫురియించు కాని అర్థమ్ముకాని
భావగీతమ్ము లవి....

### ఏడనున్నా తెలుగు వాడే!!

తెలుగు వాడు
ఏడనున్న
తెలుగు వాడి
చూపుతాడు
తెలుగు మాట
మరుస్తాడు
తెలుగు తనం
భరిస్తాడు
తెలుగు కట్టు
వదుల్తాడు
తెలుగు బొట్టు
సహిస్తాడు
తెలుగు నీతి
చాటుతాడు
తెలుగు కీర్తి
నిలుపుతాడు
తెలుగు కవిత
విసుగుతాడు
తెలుగు గీతం
పాడుతాడు
తెలుగు కళ
దాటుతాడు
తెలుగు జ్యోతి
చదువుతాడు
అంటే
తెలుగు సమితి
చేరుతాడా??

కిడాంబి రఘునాథ్ — న్యూజెర్సీ

తెలుగు కళా సమితి రానున్న కార్యక్రమములు: MAR 14, 1987: త్రిమూర్తి ఉత్సవములు NEW BRUNSWICK, NJ; April 19, 1987: మాండొలిన్ శ్రీనివాస్ కచ్చేరి, In New Jersey; August 30, 1987: వినాయకచవితి, NEW YORK లో; October 24, 1987: దీపావళి; న్యూజెర్సీలో: ఇవేగాక "తెలుగు జ్యోతి" Benefit కార్యక్రమము August 1, 1987 న్యూజెర్సీలో: సుమారు 3 గంటలసేపు ప్రదర్శింపబడే నాటకము. "తెలుగు జ్యోతి" నిర్వాహక ఖర్చులకు గాను: తేదీలను మర్చిపోకండి!

కి. కా. స.


# CORAL & JADE NOVELTY
## 80-35, 159TH ST., JAMAICA N.Y. 11432
## 22KT JEWELRY FROM MADRAS, DELHI & LONDON

BANGLES: GOLD, PEARLS, MEENA
EAR RINGS, PENDANTS RING SET
ALSO SETS IN PRECIOUS STONES
MANGALSUTRAS, VARIETY OF
JHUMKA EAR RINGS AND
**WEDDING SETS**

PRESENT PRICES FROM $ 15.70 TO $ 19.50 PER GM.

OM PENDANTS WITH LAXMI, DURGA
GANESH, HANUMAN, SAI BABA ETC.
BABY RINGS & CHAINS, GENT'S RINGS
ALL PURPOSE CHAINS, AND MANY
MORE TO CHOOSE FROM

**24 KT BANGLES & CHAINS**

ALL READY TO WEAR JEWELRY

## FASHION JEWELREY SETS (G.P)
WITH RICE SHAPE PEARLS, COLORED CUBIC ZIRCONIA, CRYSTAL SETS
SETS WITH SEMI PRECIOUS STONES & MANY NECKLACE DESIGNS
OVER 100 DIFFERENT KIND OF EAR RINGS TO CHOOSE FROM

OPEN 7 DAYS BY APPOINTMENT ONLY

SHANTA BHAT (718) 591 5154
APPROX. 3 MILES FROM HINDU TEMPLE, FLUSHING.

MAIL ORDERS ACCEPTED.

**HINDU RELIGION** **ACTION - REACTION**

Dr. Venkat N. Kanumalla
Flushing, New York

The following is an account of Action-Reaction given in Srimad Bhāgavatam, 5thCanto, Ch.26

Yamadharma Rāja, the son of the sun-god, Vivaswān, resides in the infernal regions and inflicts punishment in the same form as the crime itself, on the departed souls brought to his realm by his servants. The punishment is strictly in proportion to the sin committed by them, taking care not to violate the commands of the almighty, Lord Nārāyana. There are twenty eight types of hells to cater to the sinners.

He who takes away, by force or fraud, another's wealth, child or wife is thrown into the hell, Tāmisra, where he is tormented in that dark region by being deprived of food and water, belaboured with cudgels and tortured. He who enjoys the wife of another by deceiving the man, is cast into the hell, Andha Tāmisra, where he is severely torturted. He, who nourishes his own body and those of his family by killing other living entities, is thrown into the hell Rourava, where the very creatures killed by him are in the form of Rurus (Creatures more ferocious than snakes), and will get killed by the Rurus. In the hell, Mahā Rourava, the carnivorous creatures called kravyadas feast on the flesh of that person who during his lifetime maintained his body on animal flesh. In the hell called Kumbhipāka, the servants of Yama will fry in boiling oil that merciless fellow, who was so cruel to cook the beasts and birds alive.

That person, who was hostile to his father, a religious man and the holy scriptures, is roasted on a red hot copper frying pan in the hell called Kālasūtra. A person behaving whisically, leaving the path of righteous conduct, is dragged over trees with sword-like leaves in the hell called Asipatravana. Any perosn in-charge of doing justice, like a judge or a king, if inflicts punishment on the wrong person or a pious man, is punished in the hell, Sukaramukha, where he will be tormented in the same way as juice is extracted from sugarcane, squeezing between rollers. Anyone not behaving as per the scriptural injunctions is punished in the hell, Andhakupa, where he si tormented by the beasts and birds he killed and is troubled by mosquitoes, lice and bugs.

The person who eats the food without offering to the Supreme Lord, is thrown into the hell, Krimibhojana, where he is like a worm, living on other worms and other worms living on him. The person who steals from a pious man is punished in the hell, Sandamsa, where his skin is peeled off with red hot nippers. Persons indulging in prohibited sexual activities are made to embrace the red-hot images of the opposite sex in the hell, Taptasūrmi. Persons indulging in indiscriminate sexual activities are dragged over the adamantine thorny bushes in the hell, Vajrakantakasalmali. Ruling class people, transgressing their limits and causing trouble to others are thrown into the pools of blood, urine and pus. Persons living an immoral life, are thrown into the hell, Pūyoda, where they are tormented by aquatic creatures in the ponds of faeces and dirt. Those who kill the animals viciously hurting them using dogs, are pierced with arrows by the servants of Yama in the hell, Prānamirodha. Persons performing animal slaughter in sacrifices for mere show are hacked to pieces in the hell, Vaisasa. There are other hells called Lātābhaksha, Sārameyādana, Avichimat, Ayahpāna, Ksārakardama, Rakshoganabhojana, Sūlaprota, Dandasūka, Avatanirodhana, Paryāvartana and many others where people who indulge in giving false witnesses, consuming liquor, animal sacrifices, molesting others, arrogant people insulting others and all other sorts of unmentionable sinful activities are punished in a befitting manner.

But for those, having realised theri abominable past, repent and surrender at the lotus feet of Mahātmas, Achāryas and chant the holy names of the Supreme Person, Bhagawan Sriman Nārāyana, and will not go back to their past, there is no fear from Yama or hell, as it is assured by Yama himslef in the case of Ajamila in the sixth canto, 3rd chapter of Bhagavatam.

********************************************************************************

Answer to Problem of the Month ( Telugu Jyothi JAN '87, P 25 )

Q : Which/What is one-eightieth (1/80) of an inch thick and yet can support 80 times its weight ?

A : Very difficult to guess this. The answer is : Honeycomb !

................................................................................

PROBLEM OF THE MONTH ( Answer in next month issue)

Q : Which is the 'absolute Zero temparature' where atomic activity stops?

# చిరంజీవి "మాండొలిన్" శ్రీనివాస్ ఉత్తరఅమెరికాపర్యటన

ప్రఖ్యాత సంగీతజ్ఞుడు చి. ఉప్పల శ్రీనివాస్ (17 సం॥, పాలకొల్లు నివాసి) ఉత్తర అమెరికా పర్యటనను తెలుగు కళాసమితి నిర్వహిస్తున్నదని తెలుపుటకు గర్విస్తున్నాము 1985 రాజాలక్ష్మి బహుమతి గ్రహీత, పాశ్చాత్య వాయిద్యమయిన "మాండొలిన్"ను కర్ణాటక సంగీతమునకు పరిచయము గావించిన యువ కళాకారుడు చి. శ్రీనివాస్ ఈ పర్యటన సందర్భముగా "కే.వి. రావు-జ్యోతి రావు" బహుమతిని కూడా స్వీకరిస్తున్నాడు. అతనికి సహవాయిద్య వారులు: కుమారి ఏ. కన్యాకుమారి వయొలిన్ పై, శ్రీ ఉప్పల సత్యనారాయణ క్లారినెట్ పై, శ్రీ ఎస్.వి. రాజారావు మృదంగముపై, శ్రీ ఆర్. సుబ్బరాజు (చి. శ్రీనివాస్ గురువులు) గాత్ర సంగీతము. అందరూ పెక్కు సంఖ్యలలో విచ్చేసి ఈ యువకళాకారుణ్ణి ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నాము. వివరములకు: డా. జొన్నాడ: (201)267-1764; డా. రావు (718) 886-4647.

## TOUR OF CHILD PRODIGY "MANDOLIN" SRINIVAS AND PARTY

TFAS proudly announces the North American Tour of **1985 Raja Lakshmi Award Winner** Master UPPALA SRINIVAS, 17, of Palakollu, Andhra Pradesh. He is also popularly known as MANDOLIN SRINIVAS because of his virtuoso adoption of the western instrument to play the South Indian Classical Music since the age of 7. He has toured Australia, France, Indonesia, West Germany USA, Canada and several middle eastern countries. He is due to tour USSR in June, 1987 at the invitation of USSR to participate in INDIA FESTIVAL. During this current Canada-USA tour he will also be receiving **"K.V. Rao- Jyothi Rao" Award.** Accompanying **Mr. Srinivas** on Mandolin are, **Kumari A. Kanyakumari** on violin, **Sri S.V. Raja Rao** on Mridangam, **Sri Uppala Satyanarayana** on Clarinet and **Sri R. Subba Raju**, Srinivas's guru, rendering the vocal support.

ITINERARY:

| Date | Day | Place | Contact Person* | Telephone Number* |
|---|---|---|---|---|
| Apr. 2 to Apr. 17,'87 | | Canadian Tour | Sri Venkata Raman | (416) 467-1553 |
| Apr. 18,'87 | Sat | Cleveland, OH | Sri Venkata Raman | (416) 467-1553 |
| Apr. 19,'87 | Sun | , NJ | Dr. Rama K. Jonnada | (201) 267-1764 |
| Apr. 24,'87 | Fri | Hartford, CT | Dr. Hema Chalam | (203) 272-1095 |
| Apr. 25,'87 | Sat | Pittsburgh, PA | Sri Hanumantha Rao | (412) 856-5661 |
| Apr. 26,'87 | Sun | St. Louis, MO | Sri Sharad Sathe | (714) 227-0445 |
| May 1,'87 | Fri | Salt Lake City, UT | Sri Adusumilli | (801) 363-8302 |
| May 2,'87 | Sat | Memphis, TN | Dr. Prasad | (901) 755-1274 |
| May 3,'87 | Sun | Tampa, FL | Dr. A.V.N. Rao | (813) 961-8733 |
| May 8,'87 | Fri | New Orleans, LA | Dr. R.K. Murthy | (504) 486-7656 |
| May 9,'87 | Sat | Houston, TX | Dr. Janardhan Reddy | (713) 488-8367 |
| May 10,'87 | Sun | San Francisco, CA | Sri D.V. Sastry | (415) 992-1414 |
| May 15,'87 | Fri | Phoenix, AZ | Smt Asha Gopal | (602) 992-5444 |
| May 16,'87 | Sat | Indianapolis, IN | Sri Narayan Ojha | (317) 291-7264 |
| May 17,'87 | Sun | Los Angeles, CA | Sri Anantha Reddy | (714) 552-6956 |
| May 22,'87 | Fri | Milwaukee, WI | Sri Deshpande | (414) 228-1157 |
| May 23,'87 | Sat | Dallas, TX | Dr. Janardhan Reddy | (817) 325-6677 |
| May 24,'87 | Sun | Atlanta, GA | Sri Akella Krishna | (404) 433-9308 |
| May 29,'87 | Fri | Denver, CO | Sri Chalapathi Rao | (303) 593-8993 |
| May 30,'87 | Sat | Minneapolis, MN | Sri Arun Kumar | (612) 483-3647 |
| May 31,'87 | Sun | Chicago, IL | Smt R.S. Reddy | (312) 627-0512 |
| Jun. 5,'87 | Fri | Boston, MA | Dr. Meka Venkat Rao | (617) 862-6776 |
| Jun. 6,'87 | Sat | Washington, DC | Sri Sarma Tallapragada | (301) 972-3505 |
| Jun. 7,'87 | Sun | New York, NY | Sri Venkaiah Dama | (718) 762-7173 |

*The names of contact persons may change, when the elected officials of the participating associations change. **THE ABOVE PROGRAMS ARE ALL CONFIRMED.** Programs at other places could be arranged if the dates are suitable.

**For more details, please contact: Dr. JONNADA (201) 267-1764; Dr. RAO (718) 886-4647.**

**PLEASE ATTEND IN LARGE NUMBERS AND ENCOURAGE THE YOUNG ARTISTE.**

ఉషశ్రీ చెప్పిన

# శ్రీసుందరకాండము



పుస్తక ప్రచురణ: శ్రీ పి.వి. రమణయ్య రాజా రాజ్యలక్ష్మి ఫౌండేషన్, మదరాసు.

శ్రీ సుందర కాండ పారాయణము చేస్తే మనస్సుకు, శరీరానికి కూడా మంచిది అని పెద్దలు చెప్పేవారు. ఏ విధంగా మంచి చేస్తుందోనని ఆలోచించడానికి, అడగడానికి కూడా సమయము లేకపోయేది ఈ రోజుల్లో. ఉషశ్రీ చక్కని తెలుగు భాషలో వ్రాసిన ఈ చిన్న పుస్తకం ఎంతో బాగుంది. ఈ భావన అందరితో పంచుకోవడం మంచిదనిపించి తెలుగు జ్యోతిలో ప్రతినెలా ప్రచురించేందుకు నిశ్చయించాం. అర్థం చెప్పిన ఉషశ్రీ గారికి, పుస్తకం ప్రచురించిన శ్రీ రాజా గారికి నమస్కారములు చెప్పుకుంటూ, అందరికీ శుభం కలుగగలదనే ఆశతో ... కి.ర.

ఇత్యాశ్లే

## శ్రీమద్రామాయణే

శ్రీ సీతా రాముల జననం, వివాహం, దాంపత్య జీవనం ఆదిగా గల సన్నివేశాలు బాలకాండ—

పట్టాభిషేక ప్రయత్నం, కైక వరం, సీతారాముల అరణ్య ప్రయాణం, అనసూయా దర్శనం అయోధ్యా కాండ—

అరణ్యంలో మహర్షుల దర్శనం, విరాధ - కబంధుల వధ, శూర్పణఖ ప్రేమ, సీతాపహరణం అరణ్య కాండ—

సుగ్రీవ మైత్రి, వాలి వధ, భూగోళ విశేషాలు, వానరుల సీతాన్వేషణ యత్నం కిష్కింధా కాండ—

సేతు నిర్మాణ, లంకానగర ప్రవేశ, రావణ సంహార, విభీషణ పట్టాభిషేక, శ్రీరామ పట్టాభిషేకాది విశేషాలు యుద్ధకాండ—

కిష్కింధ యుద్ధకాండల మధ్య సుందరకాండ.

అయిదు కాండలకంటె భిన్నంగా దీనికి సుందర కాండ అని నామకరణం చెయ్యడానికి అనేకులు అనేక ఊహలు చేశారు.

సామాన్య కవి ఎవరయినా దీనికి హనుమత్కాండ, అన్వేషణ కాండ వగైరా ఊహించేవాడు.

ఆదికవి వాల్మీకి ఆ దారిని వెళ్ళక పోవడానికి కారణం యోచిస్తే—

నేను విన్న చదివిన విశేషాలను స్మరించుకుంటూ-

ప్రప్రథమంగా—

శతయోజన విస్తీర్ణమైన సాగర లంఘనానికి యోగ్యమైన రీతిలో విజృంభించిన హనుమంతుని విశ్వ రూప సౌందర్యం—

ఆధునిక నగరాలను తలదన్నే హంగులతో అలరారే లంకానగర సౌందర్యం—

ఆ నగరంలో నర నారీ జన సందోహాలు పాన మత్తతతో సాగించే రాగ సౌందర్యం—

లంకేశ్వరుడైన రావణుని రాజస రాక్షస సౌందర్యం—

అశోకవనంలో - మూర్తీభవించిన పతివ్రతా శిరోమణి జానకీ సౌందర్యం—

శరణాగత త్రాణ పరాయణుడూ, సత్య ధర్మ కవచ బంధితుడూ, జగదేక ధానుష్కుడూ అయిన శ్రీరామ చంద్రుని సౌందర్యం—

ఆత్మహత్యకు సన్నద్ధురాలైన జానకీ హనుమంతుల ప్రాణరక్షణ సౌందర్యం....

ఇన్నిటినీ మించి రమణీయార్థ ప్రతిపాదక శబ్దాలతో, ఉపమాద్యలంకారాలతో, ప్రాసక్రీడాసక్తులకు ప్రాణదానం చేసే శ్లోకాలతో, అక్షర తపస్వులను ఆనందపరిచే కవితా సౌందర్యం....

ఇన్ని సౌందర్యాలున్నందువల్లనే ఆదికవి ముచ్చటపడి దీనికి సుందరకాండ అని పేరుపెట్టాడు.

మహీకృతా పర్వతరాజి పూర్ణా<br>
శైలాః కృతాః వృక్ష వితాన పూర్ణాః<br>
వృక్షాః కృతాః పుష్ప వితాన పూర్ణాః<br>
పుష్పం కృతం కేసర పత్రపూర్ణం॥

పుష్పక విమాన వర్ణనలో యిచ్చిన యీ శ్లోకాన్ని రామాయణ పుష్పకానికి అన్వయించుకుంటే యిది సుందరకాండ ఎందుకయిందో తెలుస్తుంది.

రామాయణం భూమండలం—<br>
భూమి కాండలనే పర్వతాలతో నిండింది.<br>
కాండలు సర్గలనే వృక్షాలతో,<br>
వృక్షాలు శ్లోకాలనే పుష్పాలతో,<br>
పుష్పాలు శబ్దాలనే కేసరాలతో

అలరారుతున్నాయి.

ఆ దృష్టితో దీన్ని చదవగలిగితే కావ్యశోభ గోచ


**OUR COMPLIMENTS**

**TO**

**B & A SECURITIES CORPORATION**

**...For a job well done...**

We appreciate their acumen in Private Placement Real Estate investments and maintaining highest standards of professionalism.

**B & A Securities Corporation**<br>
**477 E. Butterfield Road, Suite 401**<br>
**Lombard, Illinois 60148**

**Chinna B. Boddipalli, President**

**In Illinois: 312-964-2255**<br>
**Toll Free: 800-323-6368**

Balcor

An American Express Company

AMERICAN EXPRESS

రించి జీవన సౌందర్యం అనుభవానికి వస్తుంది.

ఈ కాండ అంతా హనుమంతునితో నడుస్తుంది. ఈ హనుమంతుడు___

యత్ర యత్ర రఘునాథకీర్తనం
తత్ర తత్ర కృత మస్తకాంజలిం
బాష్పవారి పరిపూర్ణ లోచనం
మారుతిం నమత రాక్షసాంతకం॥

అని అనుదినం మనం ప్రార్థించే వాడుకాదు.

అంజనా నందనం వీరం
జానకీ శోక నాశనం
కపీశం అక్ష హంతారం
వందే లంకా భయంకరం॥

రామాయణంలో హనుమంతుని ధీశక్తి, ధీరత్వం కనిపిస్తాయే కాని - రామనామతారకం, భక్తి ముక్తి దాయకం - అని జపం చేసేవారి ముందు బాష్పవారి పరిపూర్ణలోచన రూపం కనిపించదు.

అంతేకాదు ఈ హనుమంతుని చూచిన క్షణంలో శ్రీరామచంద్రుడు అంటాడు:

నా ఋగ్వేద వినీతస్య
నా యజుర్వేద ధారిణః
నా సామవేద విదుషః
శక్య మేవం విభాషితం॥

అ విస్తరం అ సందిగ్ధం
అ విలంబితం అ వ్యథం
ఉచ్చారయతి కళ్యాణీం
వాచాం హృదయ హర్షిణీం॥

ఋగ్యజుస్సామవేదాలు అధ్యయనం చేసి, శిక్ష, వ్యాకరణ, జ్యోతిష, కల్ప, నిరుక్త, ఛందశ్శాస్త్రాలు కంఠపాఠం చేసి, నవవ్యాకరణాలూ కరతలామలకం చేసుకున్నవాడు తప్ప యింత చక్కగా మాట్లాడలేడు. అని.

అంటే మానవజాతికి విశిష్టంగా లభించిన మాట్లాడడం అనే విద్యను హనుమంతుని నుండి మనం అభ్యసించాలి.

కిష్కింధలో హనుమంతుడు ప్రవేశించింది మొదలు యుద్ధకాండ చివర రామపట్టాభిషేక పర్యంతం సావధాన చిత్తంతో హనుమంతుని వెంట నడుస్తూ వెళ్ళగలిగితే ఎప్పుడు, ఎక్కడ, ఎంత, ఎవరితో, ఎలా మాట్లాడాలీ, మాట్లాడి కార్యసాధన సాగించి ఉన్నత స్థానం సాధించవచ్చునూ అనేది తెలుస్తుంది.

అంతటి శబ్ద బ్రహ్మవేత్త హనుమంతుడు. దీనిలో గాయత్రీ మంత్రం నిక్షిప్తమై ఉంది, మంత్ర శాస్త్రం వుంది, బీజాక్షరాలున్నాయి. కనక అనుదినం ప్రాతఃకాలంలో పారాయణం చేసి పరమార్థం పొందండి, అని బోధించిన ప్రాజ్ఞుల వాక్యం శిరసావహించే లక్షలాది భక్తులకు అంజలిఘటిస్తూ శ్రీరామార్పణంగా ఈ కానుక మీకు అందిస్తున్నాం.

**బ్రహ్మశ్రీ పురాణపండ రామమూర్తి, శ్రీ అన్నపూర్ణమ్మల కుమారుడు సూర్యనారాయణ ప్రకాశ దీక్షితులు వినమిత శిరంతో వాల్మీకి మునీంద్రునికి ప్రణామాలర్పిస్తూ చేసిన అనువాదం యిది.**

## ఇక చదవండి!

తతో రావణ నీతాయాః
సీతాయః శత్రు కర్శనః.
ఇయేష పద మన్వేష్టుం
చారణా చరితే పథి॥

దుష్కరం నిష్ప్రతి ద్వంద్వం
చికీర్షన్ కర్మ వానరః
స ముదగ్ర శిరో గ్రీవో
గవాం పతి రివా బభౌ॥

శత్రు సామర్థ్యం గల హనుమంతుడు మహేంద్రగిరి మీద నిలబడి తలపైకెత్తి గగనతలాన్ని చూస్తున్నాడు. మోర పైకెత్తిన వృషభరాజులా గోచరించే హనుమంతుడు దేవగంధర్వగణాలు విహరించే రోదసిలో అడుగుపెట్టి ముందుకు సాగడానికి సన్నద్ధుడవుతున్నాడు. క్రూర రావణుడు మోసగించి అపహరించిన సీతాదేవిని అన్వేషించే లక్ష్యంతో మనసును ఏకాగ్రం చేశాడు.

మహేంద్రగిరి మీద పచ్చిక బయళ్ళు వైడూర్య కాంతులతో ఉన్నాయి. అక్కడ విలాసంగా విహరించే హనుమంతుడు జూలు నిక్కించి, సాగుతున్న మృగరాజులా భయంకరంగా ఉన్నాడు. అది చూసి పక్షిజాతులు, జంతు సమూహాలు గజగజలాడి తోకలు ముడిచాయి.

పర్వతం నిండా రంగురంగుల శిలాఖండాలు, సానుభాగాలలో చీని చీనాంబరాలు ధరించి భూషణాలంకృతులై కామరూప శక్తి గల యక్ష, కిన్నెర, నాగ, గంధర్వ గణాలు వాహ్యాళి సాగిస్తున్నారు.

ఆ ప్రాంతంలో కదులుతూన్న మారుతి ఏనుగుల గుంపులో గజరాజువలె గోచరించాడు.

కొంతసేపు అటూ ఇటూ బలంగా అడుగులు వేసి నడిచి, యోగ్యమైన ప్రదేశంలో నిలబడి పైకి లంఘించడానికి ఉద్యుక్తుడై :

స సూర్యాయ మహేంద్రాయ
పవనాయ స్వయంభువే
భూతేభ్య శ్చాంజలిం కృత్వా
చకార గమనే మతిమ్॥

లోకానికి వెలుగును ప్రసాదించే జగత్ సాక్షియైన సూర్యభగవానునికి, వర్షాధిపతి, బలాధిష్ఠాన దేవత అయిన మహేంద్రునికి, తనకు జన్మనిచ్చి ప్రాణికోటిని రక్షించే వాయుదేవునికి, ప్రజాపతికి, పంచభూతాలకు చేతులు జోడించి, మనసా నమస్కరించి, దక్షిణ దిశగా తిరిగి దేహాన్ని పెంచుతున్నాడు.

పూర్ణిమాది పర్వదినాలలో ఉప్పొంగే మహాసముద్రం వలె ఆయన శరీరం విశాలమవుతున్నది.

సాగర లంఘనానికి అవశ్యమైన రీతిలో శరీరాన్ని పెంచి, పిడికిలి బిగించి, పాదతాడనంతో పర్వతాన్ని ఊగిసలాడించాడు.

ఆయన ఊపిన ఊపుతో ఆ కొండమీది చెట్ల పూలన్నీ వాన కురిసినట్లు నేలకు రాలాయి. పూల జల్లులతో, సువాసనలతో ఆ పర్వతం పుష్పగిరిలా భాసించింది.

మత్తగజం శరీరం నుండి స్రవించే మదజలంలా పర్వతం పగుళ్ళనుండి నీరు పైకి చిమ్మింది.

అగ్నికుండం నుండి సెగలు క్రక్కుతూ లేచే జ్వాలలవలె ఆ గిరిమీద మణిశిలలు వెలుగుతున్నాయి.

కొండ గుహలలో సుఖంగా పడుకుని వున్న జంతు సంతతులు భయంతో మోరలెత్తి అరుస్తూ బైటపడి పరుగులు తీస్తున్నాయి.

స్వస్తిక చిహ్నాలు గల పడగలతో అలరారే క్రూర సర్పాలు విషం క్రక్కుతూ వాడి కోరలతో బండరాళ్ళను కరుస్తుంటే మంటలు లేచాయి. ఆ వేడికి కఠిన శిలలు పొడిపొడి అయాయి. సర్పవిషాన్ని హరించగల ఓషధులున్నా మంటలలో అవి మాడిపోయాయి.


Professional Quality Transfer of VIDEO TAPE through

**DIGITAL SYSTEM**

(From PAL (for India/Pakistan) to NTSC (for U.S./Canada) or NTSC to PAL)
FREE PICK-UP and FREE DELIVERY DOOR-TO-DOOR ANYWHERE IN THE U.S./CANADA AT NO EXTRA CHARGE.
Transfer done at very competitive rates.
NO FLICKERING • NO COLOR DROP • COPY AS GOOD AS THE ORIGINAL




Ask for Sam
**R.K. VIDEO DUB INC.**
60-15 Roosevelt Ave., Woodside, N.Y. 11377
CALL TOLL FREE 1-800-851-8514 (Outside N.Y. State)
IN N.Y. STATE, CALL
(718) 639-2881 • (718) 779-5144 • (718) 429-2757
IN CANADA, CALL TOLL FREE 1-800-263-8181
Ask for Rita or John
IN FLORIDA, CALL (305) 372-9443



VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

అక్కడ తపస్సు చేసుకునే వారందరూ పర్వతం బ్రద్దలవుతున్న దనుకున్నారు.

బంగారు కలశాలలో ఆసవం, ఆస్వాదించడానికి సువర్ణపాత్రలు, ఆరగించడానికి రకరకాల జంతువుల మాంసాలు, భోజ్య, చోష్య, లేహ్య, పానీయాలు, బంగారు పిడులతో అలరారే కరవాలాలతో గిరి శిఖరాల మీద విహారానికి వచ్చిన విద్యాధర దంపతులు ఎక్కడి వక్కడ విడిచి భీతచిత్తులై ఆకాశవీధికి ఎగిరారు. గుండెలు దడదడ లాడుతూంటే విద్యాధర స్త్రీలు తమ ప్రియులను గాఢంగా ఆలింగనం చేసుకున్నారు.

హనుమంతుని పాదతాడన కారణంగా వెలువడిన ధ్వని విని మహర్షులందరూ ఆశ్చర్య దృక్కులతో చూసి :

ఏష పర్వత సంకాశో
హనుమాన్ మారుతాత్మజః
తితీర్షతి మహావేగః
సముద్రం మకరాలయమ్॥

ఓహోహో! పర్వత సదృశ శరీరం కల వాయునందనుడు హనుమంతుడు రామకార్యార్థియై మహాసాగర లంఘనానికి సన్నద్ధుడవుతున్నాడు, అనుకున్నారు.

వారి మాటలతో భయం తగ్గిన విద్యాధరులందరూ ఆశ్చర్యచకిత దృక్కులతో విశాల గిరి సన్నిభదేహుడైన హనుమంతుని చూసి సంతోషించారు.

హనుమంతుడు దేహాన్ని అటూ యిటూ కదిలించగా, రోమ రోమం నిలబడింది.

సింహగర్జన చేశాడు, వానాకాలపు మేఘం ఉరిమినట్లుంది.

పొడవాటి వాలాన్ని మరింత పొడిగించాడు.

మోకాళ్ళు వంచి కూర్చున్నాడు, చేతులు ముడిచి, కంఠం బిగబట్టాడు. బల, పరాక్రమ, సామర్థ్యాలను కేంద్రీకరించి, ప్రాణశక్తిని హృదయంలో నిలబెట్టి, దృష్టిని రోదసిలో ఏకాగ్రం చేసి, చెవులు ముకుళించి, పాదాలు తొక్కిపట్టి తనవైపు చూచే వానర వీరులను ఒక్కసారి తిలకించి :

వాయువేగంతో వెళ్ళే రామబాణంలా లంకానగరంలో ప్రవేశించి జానకి దేవిని అన్వేషిస్తాను.

అక్కడ సాధ్వీమ తల్లి కనిపించకపోతే దేవలోకం వెళ్ళి వెదకి, అక్కడా లేకపోతే తిరిగి లంకకు వచ్చి రావణుని బంధించి, లంక పునాదులు కదిలించి తీసుకొచ్చి శ్రీరామచంద్రుని పాదాలముందు ఉంచుతాను మీరంతా నిర్భయంగా ఉండండి, అంటూ రెండు పాదాలతో పర్వతాన్ని ఒక్క తొక్కు తొక్కి పైకెగిరాడు.

ఆ క్షణంలో హనుమంతుడు గరుత్మంతునివలె ఉన్నాడు.

యథా రాఘవ నిర్ముక్తః
శర శ్శ్వసన విక్రమః
గచ్ఛే త్తద్వ ద్గమిష్యామి
లంకాం రావణ పాలితామ్॥

నహి ద్రక్ష్యామి యది తాం
లంకాయాం జనకాత్మ జాం
అనే నైవ హి వేగేన
గమిష్యామి సురాలయమ్॥

హనుమంతుని వేగ తీవ్రతకు కదలి లేచిన వృక్షాలు కొంత దూరం ఆయన వెంట సాగుతూంటే, ఆత్మీయులను సాగనంపే బంధుజనంలా, మహారాజులా, మహారాజు వెంట వచ్చే సైనికుల వలె కనిపించాయి.

సాగి సాగి ఆ వేగాన్ని అందుకోలేక సముద్రంలో పడుతుంటే దేవేంద్రునికి భయపడి జారుతూన్న పర్వతాల వలె వున్నా యవి.

ఎర్ర ఎర్రని లేత చివుళ్ళతో, అరవిచ్చే మొగ్గలతో నిండిన వృక్ష సమూహంలో హనుమంతుడు మిణుగురులు నిండిన మహాగిరి వలె భాసించాడు; రంగురంగుల పూలగుత్తులు మెరుపులవలె హనుమంతుడనే మేఘాన్ని వెలిగించాయి.

క్రిందికి రాలిన పూలతో సముద్రం నక్షత్ర శోభితమైన ఆకాశాన్ని తలపింపజేసింది.

బారసాగిన హనుమంతుని హస్తాలు అయిదు పడగల పాములవలె ఉన్నాయి. ఆకాశాన్ని కబళించి, సాగరాన్ని ఔపోసనం పట్టినట్టున్నాడా కపిప్రవరుడు. ఎరుపెక్కిన కన్నులు పర్వతం మీద అగ్నిగోళాలవలె ఉన్నాయి; ఉదయకాల సూర్య, చంద్రబింబాలవలె కాంతులీనుతున్నాయి.

ఎర్రని వదనం సంధ్యారాగ రంజిత సూర్యమండలంలా వుంది.

సాగి వంగిన వాలం ఇంద్ర ధ్వజంలా కొంతసేపు, అది వలయాకృతికి వచ్చినపుడు గుడి కట్టిన సూర్య పరివేషంలా వుంటున్నది.

తోక బాగా పైకి లేచినప్పుడు బ్రద్దలయిన జేగురు కొండ, నిటారుగా వున్నప్పుడు తోకచుక్క, దేహ మధ్యానికి వచ్చి పైకి లేచినపుడు మత్తేభాన్ని బంధించే పెద్ద త్రాడు.

ఆయన వేగంతో కదిలే గాలిలో ఉరుముల ధ్వని.

ఆ వాయు వేగంతో సముద్రం అల్లకల్లోల మవుతున్నది. పైకి లేచిన తరంగాలు మేఘ మండలాన్ని అందుకుంటున్నాయి. అవి శరత్కాల మేఘాలవలె వున్నాయి. ఆ తరంగాలనుండి బైటపడే జలచరాలు వస్త్ర హీనులయిన మానవులవలె వున్నాయి.

సముద్రంలోని మహా సర్పాలకు హనుమంతుడు వైనతేయుడే అనిపించాడు. ఆయన నీడ సముద్రం మీద మబ్బులా కదులుతున్నది.

వాయువీథిలో మారుతి రెక్కల పర్వతం వలె వున్నాడు. ఆయన సాగే దారిలో క్రింద సముద్రం గాలి ఒత్తిడికి క్రుంగి దోనెలా కనిపిస్తున్నది.

అడ్డు వచ్చే మేఘాలు చెల్లాచెదరవుతున్నాయి; మబ్బుల మాటున చంద్రుడేమో అనిపిస్తున్నాడు.

వాయుదేవుడు అనుకూలించగా, సూర్యకిరణాలలో వేడి తగ్గి చల్లచల్లగా వుంది వాతావరణం. అనాయాసంగా వెడుతున్నాడు హనుమంతుడు.

(ఇంకా వుంది)

---

మన జ్యోతిలో ప్రచురింపబడే అంశములన్నీ మీకు నచ్చుతున్నవనే అనుకుంటున్నాము. మీ వద్దనుండి ఏ విధమైన సమాచారము రానందువల్ల NO NEWS IS GOOD NEWS అన్న నానుడి ననుసరించి జ్యోతిని వెలిగిస్తున్నాము. ఒక్కోసారి ఈ ఉత్సాహము ఎక్కువై కొన్ని సమయములలో అనాలోచితముగా మార్పులు చేసే అవకాశములు ఏర్పడవచ్చు. ఉత్తరాలు శీర్షిక క్రింది ఉత్త "రాళ్ళు" గాక సలహాలు అందజేయండి. మీ అభిప్రాయములు మాకు ధైర్యాన్నిస్తాయి. మీకూ సహాయపడుతాయి. వ్రాస్తారుగా!!

— కి.ర. ॥సం॥


# PAUL R. RAJAN

## ATTORNEY AT LAW

*Real Estate
*Personal Injury
*Corporate Law
*Commercial Law
*Wills & Trusts
*Estate Planning
*Matrimonial
*Immigration
*Tax

195 MAIN STREET
METUCHEN, NJ 08840
(201) 321-1991

233 BROADWAY, SUITE 771
NEW YORK, NY 10279
(212) 406-3923

EVENING WEEKENDS APPOINTEMNTS AVAILABLE

MURTHY V. MUKKAVALLI

Certified Public Accountant

offers

Professional Services In :

* Taxation *
* Auditing *
* Budgeting *
* Accounting *
* Cash Management *
* Financial Planning *

97-25, 64th Avenue
Rego Park, N.Y. 11374.

Bus : (718)830-9221
Res : (718)544-4043

**THE TELUGU FINE ARTS SOCIETY, Inc.**
( A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION )
77 Hillcrest Avenue, Morristown, NJ 07960
తెలుగుకళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

MEMBERSHIP APPLICATION FORM

19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________ LAST ______________ FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________ LAST ______________ FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________

ADDRESS: ______________________ NO./STREET/APT.NO.

______________________ CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ____________ MEMBER'S ____________ SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/ CHILDREN'S NAMS/CHILDREN'S AGES/ADDRESS/PHONE No/MY OCCUPATION/ SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.

(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $18/YR.
( ) SINGLE $12/YR. ( ) STUDENT $6/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.


PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS C/O Ms. Nirmala Akkapeddi, 40 Whitewood Drive, Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

**PLEASE RENEW YOUR MEMBERSHIP FOR 1987 and ENJOY UNINTERRUPTED READING OF TELUGU JYOTHI. WE SUGGEST A LIFE MEMBERSHIP RIGHT NOW$$$$$$$**

Advertisement Donations:
Full Page: $300.00, ½ Page $175.00, ¼ Page $100.00., for the publi-cation for 12 months. For other rates call the Trustees.

**YOUR SUGGESTIONS ARE MOST WELCOME. THEY HELP TO SERVE YOU BETTER. DON'T BE PASSIVE!!!!!!!**





# LAKSHMI PALACE
HOUSE OF QUALITY PRODUCTS
103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006
NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

WE CARRY:

* GROCERIES
* SAREES
* SMALL ELECTRICAL 110/220 VOLTS APPLIANCES
* JEWELERY & 24 KT. GOLD

VIDEO RENTALS IN HINDI, TAMIL, TELUGU, KANNADA, MALAYALAM, PUNJABI AND BENGALI MOVIES AT ATTRACTIVE RATES. WE HAVE THE LATEST MOVIES.

STORE HOURS: WEEKDAYS 5-8 P.M. SAT. 12-6 P.M. SUN. 12-5 P.M

(201) 227-3564



CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 718-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS,NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

# మానర్స్

"ఇదిగో! మీ ముద్దులకూతురు సంగతి మీరే చూసుకోండి! ఏనాడన్నా తండ్రీ. కూతురు నన్ను ఖాతరు చేశారు గనకనా?" చిరాకూ. నిష్ఠూరమూ కలబోసిన స్వరం. వంటింట్లోంచి.

"ఏమైందే ఇప్పుడు?" షర్టు వేసుకుని తీరిగ్గా గుండీలు పెట్టుకుంటూ వంటింటి గుమ్మందాకా వచ్చారు వెంట్రావు. "అదిగో! ముంగిలా మాట్లాడుతుందేమో చూడండి! నామీదకైతే గయ్యిన లేస్తుంది. మరి?" ఆవిడ మాటలకు మధ్యలోనే అడ్డొస్తూ—

"అమ్మడూ! నా కళ్ళద్దాలు కనిపించ లేదు కాస్త చూసి పెట్టు తల్లీ"— అన్న తండ్రి మాటలకి సమాధానంగా. ఒలుస్తున్న ఆలుగడ్డ అక్కడపెట్టి. చేతులు కడుక్కుని. కొంగుకి తుడుచుకుంటూ వంటింట్లోంచి యివతలికొచ్చిందికూతురు.

అమ్మాయి ముందుగదిలో కెళ్ళిందాకా ఆగి. "ఎన్నిసార్లు చెప్పానే! నీకు? పిల్లల ముందు దురుసుగా. నిష్ఠూరంగా మాట్లా డొద్దని. సర్లే! ఇంతకీ సంగతేమిటి?" అన్నారు.

"ఆ! ఏముంది? దాని మనసులోని మాట చెప్పమంటే చెప్పదు. పోనీ పెద్దోడి తోనైనా చెప్పొచ్చుగా! వాడెంత బుజ్జగించినా—ససేమిరా అంటుంది. అసలా కుర్రాడికేం వంక చెప్పండి? కోరికోరివచ్చిన సంబంధం. కానీ కట్నం లేకుండా చేసుకుంటామన్నారు. అసలు మీరే దానికి అలుసిచ్చి నెత్తికెక్కించుకున్నారు అయినా—"

"అబ్బబ్బ!! నీ ధోరణి కాస్త ఆపు. ఏ కారణం లేకుండా అమ్మాయి మాత్రం ఎందుకిష్టం లేదంటుంది. నువ్వు దానితో ఇక ఆ విషయం ఏం మాట్లాడక— నేను కనుక్కుంటాగానీ!"

"ఇదిగో నాన్నా! బయట అరుగుమీద మర్చిపోయావ్!" అంటూ కూతురు అందించిన కళ్ళజోడుతీసుకుని బయటికెళ్ళిపోయారాయన.

సాయంత్రం ఆరు గంటలప్పుడు "అమ్మడూ అలా గుడిదాకా వెళ్ళొద్దాం రారా!" అన్న తండ్రిమాటల్లో అంతరార్థం వూహిస్తూ. చెప్పులేసుకుని తండ్రితోబాటు బయలుదేరింది.

"చూడు తల్లీ! ఏ విషయమైనా సంకోచ పడకుండా మనసువిప్పి నాతో చెప్పే చనువు నా దగ్గర నీకుందనే నా నమ్మకం. అందుకే ఉపోద్ఘాతాలు లేకుండా సూటిగా అడుగుతున్నాను. చెప్పుతల్లీ! ఆసంబంధం నువ్వెందుకు కాదంటున్నావు?"

"అబ్బాయి అందంగా లేడా?"

"అతని కేం? అందగాడే"

"ఉద్యోగం నచ్చలేదా?"

"బ్యాంక్‌లో ఆఫీసర్ కదా!"

"ఇంకా ఇద్దరు చెల్లెళ్ళ బాధ్యత ఉందనా"

"నాదీ! అంకెల జీతమేకాబట్టి అది భారం కాదనుకో!"

"మరి: కాబోయే అత్తగారు నిన్ను ప్రశ్నలడిగిన తీరుకి ఆవిడంటే భయపడి వొద్దంటున్నావా?"

"ఉహు—పెద్దవాళ్ళకి. పైగా అత్తగారికి ఆమాత్రం దర్పం సహజమే!"

"లేకపోతే—అతను నీతో మాట్లాడాలంటే మేమంతాబయటిగదిలోకెళ్ళినప్పుడు అతనేమైనా చనువుగా ప్రవర్తించాడా?"

"ఛఛ! అదేంలేదు:"

"మరేమిటి తల్లీ! నీ అభ్యంతరం! రేపు ఉదయానికి వాళ్ళకే సంగతీ చెప్పాలి కదా! కాదన్నందుకు సమర్థించుకోడానికి కారణం మనకైనా స్పష్టంగా తెలియాలికదా:"

"ఎలా చెప్పాలో తెలియడంలేదు నాన్నా! తీరా చెప్పాక— మీరంతా వెక్కిరించి తేలిగ్గా కొట్టేస్తారేమోనని భయం!"

"లేదమ్మా! నీ అభిప్రాయానికి నేనెప్పుడూ విలువిస్తానని నీకు తెలుసుగా! చెప్పు తల్లీ! అది ఎలాంటి కారణం అయినా సరే!"

"మరే. అతను మనింటికొచ్చినప్పుడు"

"ఆ.... వచ్చినప్పుడు ?"

"స్వీటు. హాటు పెట్టాం కదా! కాఫీ యిచ్చాం కదా!"

"అవునూ! అయితే?"-

"అబ్బ! ఎంత అసహ్యంగా - పెద్ద చప్పుడు చేసుకుంటూ తిన్నాడో! నోరంతా పెద్దగా తెరిచి. అలా కసా. పిసా నములుతుంటే...నాకెంత కంపరమేసిందో? నీకు తెల్సగా నాన్నా! అలా తినడం నా కెంత అసహ్యమో? ఆఖరికి కాఫీ కూడా- జుర్ జర్ మంటూ- ఛీ! అతనెంత అందంగా వున్నా ఆ శబ్దాలు నా కిప్పటికీ వినిపిస్తున్నట్టే. చీదరగా వుంది! మీ అందరికీ యిష్టమైన సంబంధమే. ఏ విషయంలోనూ ఏవంకా పెట్టలేని సంబంధమే! కానీ....!"

"ఆ....ఆ....అవుననుకో! కానీ.... ఇంత చిన్న...." యింట్లో తరచూ ఈ విషయంలో అమ్మాయికీ. తమ్ముళ్ళకీ అయ్యే గొడవలూ అప్పుడప్పుడూ పెద్దాడుకూడా. తమ్ముళ్ళతోపాటు అమ్మాయిని వుడికించడానికి ఇదే ఆయుధంగా వుపయోగించడమూ తను చూసీ చూడనట్లు ప్రవర్తించడం గుర్తొచ్చి. ఏం మాట్లాడాలో....ఎలా సర్ది చెప్పాలో అర్థం కాక ఆలోచనల్లో పడ్డారాయన.

—ఎం. కమల

## శ్రీమతి రాణీ అంబరావు గారికి అభినందనలు

సంక్రాంతినాడు (జనవరి 17, 1987) తమిళ సంఘము, భారతీ సొసైటీ వారు సంయుక్తంగా మన సంఘ సభ్యురాలు, కళాకారిణి శ్రీమతి రాణీ అంబరావు గారికి "OUTSTANDING SERVICE TO THE COMMUNITY" బహుమతిని బహూకరించారు. తెలుగు కళాసమితి శ్రీమతి అంబ గారికి అభినందనలను తెలుపుతున్నది. CONGRATULATIONS FROM TFAS TO SMT. RANI AMBA RAO FOR A SPECIAL PLAQUE FOR "Outstanding Service to the Community" by Tamil Sangham & Bharati Society.


**WITH BEST COMPLIMENTS FROM**

*DR. PRASAD R. GUDAVALLI*

*AND*

GOOD CARE NURSING AGENCY

SUITE 1412, 1 Hanson Pl,
BROOKLYN, N.Y. 11243

(718) 622-4300

**Krishna M. Vempaty**

ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS (PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY

ROOM 302

NEW YORK, NY 10010

(212) 242-3333

# పెన్నీ వైజ్ (?) ..... మినీకథ .....

శ్రీ తాడికొండ శివకుమార శర్మ - Piscataway, NJ

బాలసుబ్రహ్మణ్యం ప్రోగ్రాం న్యూజెర్సీలో - అందులోనూ మాకు దగ్గరగా - తెలుగు సమితి వారు ఏర్పాటు చేస్తే వెళ్ళాను. ఈ దేశంలో దాదాపు రెండేళ్ళ నుంచీ వున్నా, చదువు వల్ల, టైం దొరక్క ఇలాంటి వాటికి వెళ్ళడం ఇదే మొదటి సారి. అందుకనే అంతమంది తెలుగువాళ్ళ నొక్కచోట చూసి ఆశ్చర్యపోయాను.

అయినా అంతమంది లోనూ నాకు తెలిసినవాళ్ళెవ్వరూ కన్పించలేదు - నన్నిక్కడికి తీసుకవచ్చిన ఫణి తప్ప. నాకంటే చాలా ముందొచ్చాడు ఫణి అమెరికాకి. అందుకని వాడికి పరిచయమున్న వాళ్ళెక్కువ. వాణ్ణి తెలిసినవాళ్ళు నాకు తక్కువ మంది కన్పించారు. వాడు ఆ జనంలో మాయమవడానికి ఎంతో సేపు పట్టలేదు. నా పరిచయాలన్నీ మా యూనివర్శిటీకి పరిమితమవడం వల్ల సమితి వాళ్ళిచ్చిన కాఫీ కప్పు పుచ్చుకుని ఆ వరండాలో ఓ చివర నిలబడ్డాను. ప్రోగ్రాం ఇంకా మొదలవలేదు.

అప్పుడు చూశాను రాజుని. వాడూ, నేనూ బి. టెక్‌లో క్లాస్‌మేట్సుం, ఒకే హాస్టలు కూడా. సూటూ అదీ వేసి, ఓ టై కట్టి అటూ ఇటూ హడావిడిగా తిరుగుతున్నాడు. వాడెప్పుడూ అంతే - కొద్దిగా హైపర్. వాడు నా వైపు చూసే అవకాశమున్నట్టు లేదని నేనే వెళ్ళి వాడి భుజం తట్టాను. నావైపు చూసి ఆశ్చర్యపోయాడు.

"హాయ్, వాట్ ఎ సర్ప్రైజ్!"

"ఇంకా గుర్తు పట్టవేమో అనుకున్నాను."

"ఛ. మరీ చెత్త మాట్లాడకు. పద, ఓ కాఫీ తెచ్చుకుందాం. మనం చాలా మాట్లాడుకోవాలి."

ఆ తర్వాత మాటల్లో పడి ఎంతసేపున్నామో తెలియదు. పాత జ్ఞాపకాలు, హాస్టలు రోజుల్ని తలచుకుని చాలా సేపు గడిపాం. మేమేం ప్రోగ్రాం మిస్సవలేదండోయ్!! ఎందుకంటే, తెలుగువాళ్ళ సంప్రదాయం ప్రకారం ప్రకటించిన టైంకి రెండుగంటలు ఆలస్యంగా మాత్రమే మొదలయింది.

ప్రోగ్రాం అయేసరికి రాత్రి పదిగంటలయింది. ఫణి హడావుడిగా నా దగ్గరికి వచ్చాడు - తనకి కొద్దిగా లేటవుతుందని చెప్పడానికి. ఫరవాలేదు, రాజు నన్ను డ్రాప్ చేస్తానన్నాడని చెప్పాను.

"ఇదే మన పంచకల్యాణి." గర్వంగా కారుని చూపించి చెప్పాడు.

"HONDA ACCORD నల్లగా, చీకట్లో కూడా చిరుతపులిలా వుంది. ఉద్యోగంలో చేరగానే కొన్నాట్ట - ఓ ఆర్నెల్ల క్రితం. బయల్దేరిన కాస్సేపటికి అడిగాడు - "ఈ ప్రోగ్రాంకి నువ్వెంత కట్టావ్?"

నాకు ఒక్క క్షణం అర్థం కాలేదు ఎందుకడుగుతున్నాడో.

"ఏడు డాలర్లు" జవాబివ్వగానే నా బుర్రలో లైటు వెలిగింది.

"అహ్హా! నేనేం కట్టలేదు తెల్సా?" ఆ చీకట్లో కూడా వాడి మొహంలో గర్వంతో కూడిన చిరునవ్వు ఊహించగల్గాను.

ఈ రాజుతో గొడవ ఇదే. టిక్కెట్లు ఎగేసి admission సంపాయించడం వాడికి భలే కిక్ ఇస్తుంది. వాడికే జబ్బు ఇంకా పోలేదన్నమాట - కావాల్సినంత హాయిగా సంపాదించుకుంటున్నా! వాడేమీ మారేది లేదు. ఈ రోజు ఘనకార్యం వాడికి బాగా ఉత్సాహాన్ని ఇచ్చినట్లుంది - పైగా రాత్రి కావడంతో రోడ్డుమీద జనసంచారం అంతగా లేదు - కాస్త జోరుగా పోతున్నాడు. అదే చెప్పాను. ఏ మాత్రం లెక్కచెయ్యకుండా అన్నాడు —

"ఓరేయ్! ఈ కారయితే ఈ మధ్యనే కొన్నాను కానీ, ఈ దేశంలో అడుగుపెట్టిన దగ్గర్నుంచి రెండేళ్ళకు పైగా - డ్రైవ్ చేస్తున్నాను - ఒక్క టిక్కెట్టు లేకుండా. తెల్సా?"

ఇంకేం చెప్పేది? హుషారుగా ఏవో కబుర్లు చెప్తున్నాడు వాడు. నేనవేవీ వినే స్థితిలో లేను. కళ్ళు మూస్కుని ప్రత్యక్షమవబోయే సోమవారం గురించి ఆలోచిస్తున్నాను.

"డామిట్!" రాజు వేసిన కేకలో కూడిన exclamation తర్వాత కారుకి బ్రేక్ పడ్డది. ఏమిటన్నట్టు వాణ్ణి అడక్కుండానే తెల్సింది - కారు నిండా రిఫ్లెక్ట్ అవుతున్న flashing red lights చూడగానే.

టిక్కెట్టు ఇచ్చేముందు సదరు సంఘ పరిరక్షకుడు చాలా వినయంగా మనవి చేశాడు. "యూ డిడ్ నాట్ స్టాప్ ఎట్ ది స్టాప్ సైన్ సర్!"

. నాకున్న అనుభవంలో నాకు తెల్సు - న్యూజెర్సీలో మూవింగ్ వయొలేషన్ అంటే అరవై డాలర్లు ఫైను అని.

రాజు ఈ టిక్కెట్టు ఏం చేస్తాడో!!!!

* * * *

## జబ్బు

"డాక్టర్‌గారూ, నా భార్యకు అర్థంలేని జబ్బు పట్టుకుందండి. రాత్రిపూట చిన్న చప్పుడు వినిపించినాగాని దొంగలు పడుతున్నారేమోనని భయపడుతుందండి" అన్నాడు సుబ్బారావ్.

ఓ పాతిక రూపాయలు ఫీజు ఇప్పించుకుని "ఏం ఫర్వాలేదు. దొంగలు పడేటప్పుడు చప్పుడు చేయరని చెప్పండి" అని సలహా ఇచ్చాడు డాక్టర్.

సుబ్బారావు మరునాటి రోజు మళ్ళీ వచ్చాడు.

"ఇప్పుడెలాగుంది" అడిగారు డాక్టర్.

"ఇప్పుడు చీటికి మాటికి లేచి కూర్చొని చప్పుడవ్వటం లేదుకదా! దొంగలు పడుతున్నారేమోనని భయపడుతుందండి" గాభరాగా చెప్పాడు సుబ్బారావు.

—యం. మహేష్ సాయికుమార్, వనపర్తి

రాజు, గోపీ సినిమాకు వెళ్ళారు. శోభనం సీనువద్ద కరెంటుపోయింది.

"ఎందుకాగిపోయింది" అడిగాడు రాజు గోపీని.

"శోభనం కదా లైటు ఆర్పుకొని వుంటారు" చెప్పాడు గోపీ.

—ఎ. కిరణ్‌కుమార్, అనాతవరం

FOR SPECIALIZED & PERSONAL CARE
FROM NEWBORNS TO TEENS

VIJAYA RADHAKRISHNA, M.D., F.A.A.P.

(Over 15 Years of Experience)

OFFICE HOURS BY APPOINTMENT

OPEN MONDAY - SATURDAY

57 Brunswick Woods Dr.
East Brunswick
NJ 08816
(201) 390-7552

1034 Stelton Road
Piscataway
NJ 08854
(201) 981-1399

# శృంగార తరంగిణి

-మాడుగుల నాగఫణిశర్మ

## స్త్రీ శక్తి

యోనగురుభి ర్నమిత్రై ర్నవివేకేనాపి నైవ రిపుహసితైః
నియమిత పూర్వ స్సుందరి! స వినీతత్వం త్వయా నీతః (గోవర్ధన సప్తశతి)

''చూడ్నాయనా! మనది చాలా పెద్ద సంసారం. నీ తమ్ముళ్ళూ, చెల్లెళ్ళూ, అక్కలూ, నేనూ, మీ తండ్రీ అన్నిటికీ మించి మా కోడలూ — యిలా యింతమందినీ పస్తుపెడుతూ వచ్చేజీతం డబ్బంతా — ఆ పాడు తాగుడుకే తగలేస్తే ఎలాగరా? నువు చదువుకున్నవాడివి. నా మాట విని ఆ పాడలవాటు మానెయ్‌బాబు!'' ఉదయాన్నే తల్లి హితబోధ.

'అమ్మా! తలనొప్పిగా వుందమ్మా!'

''ఒరేయ్! మనం డబ్బుకు పేదవాళ్ళంకావచ్చు. గానీ సభ్యతకూ — సంస్కారానికీ మనం ధనికులం. మన కులంలో ఏనాడూ లేనిదిరా ఈ దుర్వ్యసనం. నీవీ అలవాటు మానేస్తావా? మమ్మల్నే గంగలో దూకి చావ మంటావా?'' తండ్రి మందలింపు.

''అబ్బా! తలనొప్పి మరీ ఎక్కువైంది.
వస్తాను నాన్నా! బయట కొంచెం పనుంది.''

''ఏరా! ఎటో బయల్దేరావ్? అసలు చోటికా ఏం?'' ఎదురైన మిత్రుడి వేళాకోళం. ''నీవేమీ అనుకోపోతే నేనోమాట చెబుతారా! నీవా చోటికసలు వెళ్ళొద్దు. మీది పెద్ద కుటుంబం. చదువుకున్నవాడివి. బాధ్యత గలవాడివి. నీవే యిలా వ్యసానికి బానిసవైపోతే ఎలా? అలా కావద్దురా!'' ఆ మిత్రుడి సలహా.

''అబ్‌బ్బా! ఈ వేళ తలనొప్పి ఎక్కువగా వుందిరా వస్తా!''

అదిగో — దూరంగా నుదుటికి చేయి ఆన్చి పరిశీలనగా మాస్తూ — మరోచేత్తో కండువా సర్దుకుంటూ వస్తున్నారు — ఆ వచ్చేది కరణంగారే కాబోలు.

'వచ్చాన్ బాబోయ్!! పొద్దుట్నుంచీ ఈ హితోపదేశాలు వినలేక వస్తున్నా!
ఇక ఈనేం చెప్పబోతాడో!!

ఎటు తప్పించుకోడానికీ వీలులేదు. అదే పనిగా ఇటు కేసే వస్తున్నాడు. ఇంకా వస్తున్నాడేమిటి — వచ్చేశాడు.'

''బాబూ! కులాసాయేనా! ఈ మధ్య కనిపించడం లేదూ!! ఆ ... అదేలే విన్నాను. అయినా నమ్ముకున్న పదిమందినీ సంతోషపెట్టాల్సిందిపోయి — యిదేం పనిబాబూ!'' అప్పటికే మిట్టమధ్యాహ్నం దాటుతోంది.

ఈ మాట వినగానే అతడికి మండిపోయింది —

''అబ్‌బ్బా!''

''ఏం బాబూ!''

''ఏం లేదండీ పొద్దుట్నుంచీ ఒకటే తలనొప్పి — వస్తాను'' గబగబా కదిలాడు.

అదిగో ఆ వీధి చావిడిలో చేరిన వారందరూ (అతని దృష్టిలో ఆకతాయిలు) ఏదో ఒంకతో తనను వెక్కిరించే వాళ్ళే — ఏదో గుసగుసలాడుతున్నారు.

''ఒరేయ్! ఆ వెళుతున్నాడు మాశావ్! వాడి గురించి నీకు తెలుసా?'' అందులో ఒకడు.

''బలేవాడివే! ఈ వూళ్ళో వాడిగురించి తెలీని వాడెవడురా!

''వాడు పచ్చి తాగుబోతనీ — యింకా... యింకా...'' మరొకడి మాట.

అతడు వినలేక గబగబా వెళ్ళిపోయాడు.

అయితే, అతడి ఆలోచనా సరళి మారలేదు.

'కుక్కతోక' సామెత యిలాంటివారికోసమేనేమో!

'ఛీ ఛీ ఛీ! పాడులోకం దీనికి యితరుల లోపాలు వెతకడంతప్ప రెండో పనిలేదు.

ఇంట్లో — అట్లా, బయట యిట్లా' విసుగుపడ్డాడు.

సాయంత్రందాకా తిరిగాడు. రాత్రికి యిల్లు చేరాడు. తప్పలేదు. భార్య చిరునవ్వుతో స్వాగతం చెప్పింది. అతడు బాధంతా మరచిపోయాడు. మనసు చల్లబడింది — భోజనాలయ్యాయి. మెల్లగా పరువం పడకచేరింది. ఇంత సేపూ భార్య తనతో ఒక్కమాట కూడా మాట్లాడలేదు. ఆమె ఆకు మడుపులందిస్తూంది. అతడానందంగా వున్నాడు. ఆమెను పలకరించాలనిపించింది.

'ఊ ! నవ్వులూ — మాపులూ — యింతేనా?
ఓసారి ముద్దుగా పలుకరించరాదూ!
ఏం పలికితే ముత్యాలు రాలిపోతాయా?''

''ఆ — రాలితే అవి ఏరుకుని మళ్ళీ
మీరా దుకాణానికి వెళ్ళడానికా?''

''అబ్బా! నీక్కూడా వేళాకోళమేనా?''

''వేళాకోళం కాదండీ! ఏ భార్యకైనా వుండే బాధే యిది.
ఆ అలవాటు మానెయ్యరూ!''

కాస్సేపు తటపటాయించాడు.

''ఊ...—సరేలే!''

''లే కాదు — ఏదీ చెయ్యి ... ఒట్టేయండీ.''

ఇక తప్పలేదు. ఆ ఓర మాపులకోసం — ఆ నవ్వుల పువ్వుల కోసం — ఆమె సంతోషం కోసం ఒట్టేశాడు — ఆ అలవాటు మానేశాడు శాశ్వతంగా.

ఆహా!

తల్లి లాలించినా, తండ్రి మందలించినా, మిత్రుడు వేధించినా, గురువు బోధించినా, గిట్టనివాళ్ళు తిట్టి పోసినా ఎవరేమి చేసినా సాధ్యంకానిపని —

ఒక్క క్రీగంటి మాపుతో
ఒక్క చిన్ని నవ్వుతో
ఒకే ఒక్క మాటతో — సాధ్యమయింది.
అదే సృష్టిలో స్త్రీ గొప్పతనం.




**Dama Venkaiah**
**140-14 Laburnum Ave.**
**Flushing, NY 11355**
**718/762-7173**

Northwestern Mutual Life
The Quiet Company

If you are not happy with your current I.R.A., Keough T.D.A and other retirement investments performances or for new accounts read further and direct your inquiries to me. While no one can accurately predict the future, past performance may be a guide.

The return on NML variable annuity contracts during 1986 was generally very good. Using the current series of Account B contracts as an example, the increase in the accumulation unit values was as follows:

| ONE FUND PERFORMANCE | ACCOUNT B | |
|---|---|---|
| | 12/31/85 thru 12/31/86 | 12/31/81 thru 12/31/86 |
| Stock Division | 18.52% | 14.79% |
| Bond Division | 16.49% | 17.27% |
| Money Market Division | 5.11% | 7.81% |
| Multiple Investment Division | 17.23% | 15.20% |

# WE, THE TELUGUS ..... శ్రీమతి రాధికా శాస్త్రి .. RANDOLPH, NJ.

సాయంత్రం డిన్నర్ పార్టీ పెద్ద ఎత్తున తలపెట్టుకుని, ఆ పనిలో సతమతమవుతున్న సమయంలో డోర్ బెల్ వినిపించి తలుపు తెరచింది మాధవి. వచ్చిన వ్యక్తి ఆమెకు అపరిచితుడు. తండ్రి వైపు స్నేహం వలన అతనిని పార్టీకి ఆహ్వానిస్తే ఆ సమయంలో వచ్చారాయన, సాయంకాలం వేళ కాదని. మొగక్కే మాలయ్యాక అతిథిమర్యాదలు చేసింది గృహిణి పనితొందరలో వున్నా, లేసటు వెనక్కి నెట్టి బిరువన్నలో.

కొద్దిగా నోట కరచి ఇడ్లీ ప్లేటు వెనక్కి నెట్టి "It is too hot. I can't eat," అన్నారట డా॥ సత్య గారు, సాంబారు కారం వుందేమోనని. పప్పుడిలోనైనా తినమని వినయంగా అన్నారు మాధవి నాన్నగారు. "I am not used to this food!" అని ఒకే ఒక ఇడ్లీ పంచదారతో బలవంతపు బ్రాహ్మణార్థంలా తిన్నాడట. మాటల సందర్భంలో మాధవి ఆ అతిథి గురించి మాట్లాడుతుండగా తెలిసిన విశేషం - డా॥ సత్య గారు (ఉరఫ్ సత్తిబాబు) నాకు సన్నిహిత బంధువని. ఇక మాధవికంతా అర్థమయింది ఆ అతిథిని గూర్చి.

మా కుటుంబాలలో డా॥ సత్యగారి తండ్రిని గూర్చి కథలు కథలుగా చెప్పుకునేవారు, "అల్పసిరి, మిడిసిపాటు మనిషి" అని. డా॥ సత్యగారు యీ దేశం వచ్చి 10 సంవత్సరాలు కాలేదు. తెలుగు మాట్లాడ్డం మరచిపోయాడు. అసలు తెలుగులో మాట్లాడ్డమే అనాగరికమని మానుకున్నాడంటే ఆశ్చర్యం లేదు. అలా మన భాషను మరచిపోవడం, మన తెలుగువారి ప్రత్యేకత. పైరకం వ్యక్తులు మన దేశం వెడితే తల్లిదండ్రులు ఎంతో కష్టపడి Table Meals (అంటూ, ఆచారాలు మరిచిపోయి) అమరుస్తారు. Bread, jam లాంటివి తెప్పించి పెడుతూ తమ పుత్రరత్నం అమెరికాకు ఎలా అలవాటుపడి పోతున్నాడోనని వాపోతూ.

అంతా అలా వుంటారని కాదు నా ఉద్దేశ్యం. కొందర్లో ఇంకో రకమైన మార్పులూ కనిపిస్తుంటాయి. మాకు తెలిసిన వారు పాశ్చాత్య నాగరికతకు ప్రతిబింబంగా వుండేవారు. Jeans, Ball games, American style Parties కు తప్ప వెళ్ళేవారు కారు. ఇండియన్ పార్టీలంటే వెగటు (కానీ కల్తీ లేని తెలుగు భోజనం ఇష్టమే!) మన సంప్రదాయాలలో నమ్మకం నాస్తి. కానీ గత కొద్ది సంవత్సరాలుగా దైవమూ, భక్తీ, దైవసంబంధమైన కార్యక్రమాలలో పాల్గొనడం చూస్తుంటే మాకు ఆశ్చర్యమనిపించింది. ప్రతి వ్యక్తికీ నిగూఢంగా "నేనెవరూ? నా తరువాత మరేమిటి? అనే ప్రశ్నలు బాధిస్తూనే వుంటాయి. పై లాంటి వారు కొంత ఆలస్యంగానైనా వచ్చిన మార్పు తమ ప్రగతికి, మనుగడకూ, పురోగమనానికి దోహదం చేస్తున్నదంటే హర్షించదగ్గదే.

మరోక విధమైన మార్పులను కూడా మనం చూస్తూనే వుంటాం. ఈ దేశానికి రాకపూర్వం అంతగా లేని రుచులు, అభిరుచులు ఒక్కుమ్మడిగా వస్తాయి. (నాకైతే చేమకూర, కాకరకాయ అంటే నిషేధం అక్కడ. మరి ఇప్పుడో అవి కనిపిస్తే కొనకుండా వదలను!) అలాగే కళాభిమానం, కళాసక్తి, కళాతృష్ణ ఇక్కడికి వచ్చిన తరువాతే ఎక్కువయిందని చెప్పుకోవాలి. మనగడ్డకు దూరంగా వున్నప్పుడే, వీటిని మిస్సవుతున్నామనే ఆవేదనతో, అవకాశమున్నంతవరకు వాటికి దోహదం చేయాలన్న తపన వుంటుంది. అక్కడే వుంటే ఈ ఆసక్తి వుంటుందా అంటే అనుమానాస్పదమే. ఈ మధ్య ఇండియాకు VISIT కు వెళ్ళినప్పుడు పేపర్లో చూసి SIKKIL SISTERS వేణుగాన కచ్చేరీకి మా తమ్ముణ్ణి కూడా తీసుకువెళ్ళాను. అక్కడ క్రింద తివాచీమీద కూర్చోవాలి. మా వాడు తెగ అవస్థ పడిపోతున్నాడు. ఓ గంట అయిన తర్వాత వెళ్ళిపోదామంటే మరో గంట ఆపాను బలవంతంచేసి. "ఇచ్చిన పదురూపాయలు గిట్టుబాటు కాదా కచేరీ అంతా అయ్యేంతవరకూ వుండకపోతే" అని వెటకారం. పెరటిచెట్టు వైద్యానికి పనికిరాదన్న సామెత నిజమే. అవును మరి, వారికి చైనా సిల్కులు, మనకి కంచిపట్టులు. పార్కర్ పెన్నులు అక్కడ, పేపర్‌మేట్లు ఇక్కడా. ఈ మధ్య తెలుగు చిత్రాలలో కూడా తెలుగు మాటలు ప్రేక్షకులకు అర్థం కావేమోనన్న భయంతో అవే డైలాగులను తిరిగి ఇంగ్లీషులో చెప్పడం.

తెలుగు భాషను పిల్లలకు నేర్పడంలోనూ, మాట్లాడుకోవడం మనమే ఎక్కువగా చేస్తున్నాం, ఎక్కడో డా॥ సత్యగారి వంటి వ్యక్తులు తప్పిస్తే. వారిలాగా americanized అయిపోయామనుకున్నా, ఈ దేశపు ప్రజల, ప్రభుత్వ దృష్టిలో మనమెప్పుడు అక్కడివారమే ఎన్ని తరాలు దాటినా. ఏ జాతిలో గానీ, మతంలో గానీ మంచిని గ్రహించడంలో తప్పులేదు. అంతమాత్రాన మన అభిరుచులను, అలవాట్లనూ మూలనాడడం సమంజసం కాదు. మనం మన జాతిని, మతాన్ని, భాషనూ గౌరవంగా చూడగలిగినప్పుడే ఇతరులు కూడా విలువనిస్తారు. మన ముందుతరం వారికి మార్గదర్శకమూ అవుతుంది.

SO LET US KEEP OUR IDENTITY!!!!

---

**ONE OF THE** great mysteries of life is how the idiot that your daughter married can be the father of the smartest grandchildren in the whole wide world.


**Sari Emporium**

A UNIQUE SARI AND FABRIC STORE

SERVING CENTRAL NEW JERESEY

KIND OF A STORE
YOU HAVE BEEN WAITING FOR
WHERE QUALITY COSTS LESS

§§§§§ SPECIAL SALES §§§§§
is going on
Save upto 40 %

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
(201) 283-4768
¶ Exit 131 off Garden State Parkway
- Take left at the exit. Then
Sharp left - Right at next light.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి 1986 మినీ కథల పోటీలో రు.100/-లు కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

# అంటు

చల్లనివేళ. సూర్యకాంతి ఏటవాలుగా మొక్కలపైన పడుతుంటే లేత లేత కిరణాలు తాకి మరింత అందంగా కనిపిస్తున్నాయి పువ్వులు.

అబ్బా! ఎంత చక్కని గులాబీలు. ఎర్రగా అరచేయంత పూలు. ఒక్క ఎరుపే కాదు. రకరకాల రంగుల గులాబీలు గుబురుగా విరబూస్తున్నాయి. కొన్ని వాడిపోయున్నాయి, వాడిపోయినవి రాలిపోయి కూడా వున్నా యా తోటలో.

రాలిన పూలు రోజూ తుడుస్తూ ఏరుతుంటుంది రాజి. ఏరిన రేకలు మొక్క మొదట్లో వేయమంటుంది నీలవేణమ్మ.

రాజికి రాలిన పూలు ఏరుతున్నపుడు వుసూరుమంటుంది. ఇంతవరకు గులాబి పెట్టుకునే అదృష్టం దొరకనందుకు బాధపడుతూ వుంటుంది.

నీలవేణమ్మగారి తోటలో పని చేస్తున్నప్పుడల్లా తన గుడిసె, గుడిసెముందున్న మూడడుగుల జాగాలోని మొక్కలు గుర్తుకొస్తాయి.

"అంత ఎత్తుకి నీళ్ళు మొయ్యలేవమ్మా" అంటే...

"నాను కదా మోస్తాను నీకేనికి" అంది.

"రిక్షా ఇంత మెరక్కి రోజూ తేలేనమ్మా" అంటే...

"ఎక్కడో ఒక్కాడ కిందన యెట్టుకోవచ్చయ్యా" అంది.

తండ్రి ఎంత చెప్పినా వినిపించుకోలేదు. ఎన్ని కష్టాలకైనా ఓర్చుకుంటానంది. ఇంతకంటే మంచి గుడిసె దొరికినప్పుడు మారిపోదుముగాని, ఇప్పుడు మాత్రం ఇక్కడే వుండుమంది. మెట్టకి ఎగువనున్న గుడిసెలో దిగి నాలుగు సంవత్సరాలైంది.

ఆ మెట్ట పట్నానికి మధ్యలో వుంది. రాజి గుడిసెకు వెళ్ళాలంటే క్రిందనున్న గుడిసెలన్నీ దాటుకొని మెట్ట పైకెళ్ళాలి. పైకెక్కి చూస్తే చుట్టూరా మేడలే కనిపిస్తాయి. మేడల పైనుండి చూసేవాళ్ళకి అక్కడ గుడిసెలన్నీ చంద్రునిలో మచ్చల్లా కనిపిస్తాయి.

రాజి గుడిసె మాత్రం ఆ గుడిసెల్లో చంద్రునిలా వుంటుంది. గుడిసె ముందున్న మూడడుగుల జాగాలో బంతి, చేమంతి, డిసెంబరులు, క్రోటన్సు మొక్కలు పెంచింది. మొక్కలకీ గుడిసెకీ కలిపి కప్పినట్టు 'దడి' కట్టింది. పర్ణశాలలా చక్కగా, శుభ్రంగా, అందంగా వుంటుంది గుడిసె.

రాజికూడా అలాగే చక్కగా, శుభ్రంగా, అందంగా వుంటుంది. అంత పొడవూకాక, లావూలేక మామూలుగా వుంటుంది. ఎప్పుడూ జడ వేసుకోదు. సిగ ముడుచుకుంటుంది. సిగలో ఏదో ఓ రకం పువ్వు ప్రతి రోజూ పెడుతుంది. పువ్వు దొరకనప్పుడు ఏదేనా క్రోటన్సు ఆకైనా తురుముకుంటుంది.

పూవో, ఆకో సిగలో లేనిరోజు ఏదో వెలితిగా అనిపిస్తుందామెకు. ఆ అలవాటువల్లే పూల మొక్కలు పెంచింది. కాని అన్ని కాలాల్లో పూసే మొక్కలు దొరకలేదు. రాజికి అన్ని కాలాల్లో పూసే మొక్కలు కావాలి. అందులోనూ గులాబి మొక్కలంటే మహా ఇష్టం. సిగలో గులాబి పెట్టుకోవాలని ఎప్పటి నుంచో కోరిక. చిన్నప్పటి నుండీ ప్రీతి.

"అయ్యా అల్లా పువ్వు" అని బజారులో గులాబి చూపిస్తే "దినం జరక్క సస్తుంటే నీకు సోకులు కావాలమ్మా" అని తండ్రి విదలించా డోరోజు. అది

718-899-5959

OPEN SEVEN DAYS A WEEK

**ALI ENTERPRISES**

**AUDIO VIDEO OUTLET, INC.**

**73-08 37TH AVENUE, JACKSON HTS. NY 11372**

**TV'S, VCR'S, MAJOR APPLIANCES, ETC. (110-220 VOLTS)**

**RETAIL . WHOLESALE . EXPORT**

**MAIL ORDERS EXECUTED PROMPTLY**

BIGGEST EXPORTER OF 220 VOLTS APPLIANCES TO INDIA

SPECIAL DISCOUNTS FOR TFAS MEMBERS

(అంటు)....

లగాయతు గులాబి గగనమైపోయింది రాజికి.

ఎవర్నడిగినా వాళ్ళ దగ్గరున్న బంగారం అడుగుతున్నట్టుగా బాధపడిపోతారు. 'నీ కెందుకే గులాబి పువ్వు' అని హేళనగా నవ్వుతారు.

'తన లాటోలు గులాబి పెట్టుకోకూడదా!? గులాబి అన్ని పువ్వుల్లాంటి పువ్వు కాదా? ఇది గొప్పోల ఇంట్లోనే వుంటుందా? గుడిసెల్లో గులాబీలు పూయవా?' అని అనుకొని బాధపడుతూ వుంటుంది.

వాకిట్లో గులాబి మొక్కలు చూసేకనే నీలవేణమ్మ గారి ఇంట్లో పనిలో కుదిరింది. కుదిరి ఆరు మాసాల యింది. ఐదు మాసాలై గులాబి అంటు అడుగుతూనే వుంది.

రాలిన పూవు కూడా పైకి పోనివ్వని నీలవేణమ్మ ఈవేళ రేపూ, రేపు ఎల్లుండీ చేసుకుంటూ వచ్చింది. అడగ్గా అడగ్గా 'రేపిస్తానంది'.

రాజి ఎగిరి గంతేసింది.

"అయ్యా! రేపు గులాబంటు నీలమ్మగోరిస్తామన్నారు" అంది జీవితంలో ఒక పెద్ద కోరిక తీరిపోతున్నట్టు.

తండ్రి ఆ మాట ఏమీ పట్టించుకోలేదు. రిక్షా లాగి లాగి నీరసించిన శరీరం రాజి పెళ్ళి సమస్యను తలలో మోస్తూ మరింత కృంగిపోతుంది. రాజికి ఇవేవీ పట్టవు. నీలవేణమ్మ అంటు ఇస్తుందని మహా ఆనందం.

జరగబోయే శుభం గురించి చెప్పినట్టు ఈ వార్త గొప్పగా చెప్పేసింది ఈ పొరుక్కి, ఆ పొరుక్కి.

"అనె రాజి. పూలంతే నీకేటే ఇంతెర్రి" అని పొరిగింటావిడంటే...

"యెర్రేటిది! నివ్వు రోజా సుట్ట తాగవా నానూ అలాణె సిగలో పువ్వెడతాను. నివ్వు రోజా 'పకోడీ

# వ్యాధులతో యుద్ధం

## విజయలక్ష్మి రామకృష్ణన్

కోచ్ కనిపెట్టి ట్యూబర్క్లిన్ దశాబ్దాల తర్వాత క్షయవ్యాధిని పట్టుకునే స్థితి నిర్ధయించడానికి ఉపయోగించారు (T. B. Skin tests.) కోచ్ పరిశోధనల ఫలితంగా సూక్ష్మజీవుల గురించిన విజ్ఞానం వృద్ధిచెందింది. ఫలితంగా గాలిలో, నేలలో, నీటిలో నివసిస్తూ తక్కిన జీవరాసుల వ్యాధులకు కారకాలయినవి, మనిషికి ఉపయోగపడేవి అయిన సూక్ష్మజీవులను వివిధజాతుల క్రింద విభజించడం జరిగింది కాదు. ఈ పని అంతా ఒకరివల్ల జరిగింది కాదు ఎంతోమంది ఉత్సాహవంతులు ఈ కొత్తశాస్త్ర విషయంలో శ్రద్ధ వహించి దీన్ని వృద్ధిచేశాడు. తత్ఫలితంగా సూక్ష్మజీవుల శాస్త్రం (Micro biology) అంటూ ప్రత్యేకంగా ఏర్పడింది.

వ్యాధులన్నీ బాక్టీరియా వల్లనేకాక, వైరసులు, ఫంగసు, ప్రొటోజోవా (Protozoa) అనబడే ఏకకణజీవివల్ల కూడా కలగటం గుర్తించి, కంటికి కనబడని జీవకణాలన్నిటికి కలిపి సూక్ష్మజీవులు (Microbes) అని పేరు పెట్టాడు 1878 సెడిల్లాట్ (Sedillot) అనే సర్జన్ కురుపులు, రాచపుండు, గొంతునొప్పి అమ్మోనియా ప్రకూతి జర్వం గనోరియా మినింజైటస్‌లకు కారణం వివిధ రకాలైన పలయాకారపు బాక్టీరియా, టైఫాయిడ్, డిఫ్టీరియా, డిసెంట్రీ, క్షయ, కుష్ఠు ధనుర్వాతం, (Titanus) మొదలగు జబ్బులకు తిన్నగా చువ్వలాగే వుండే బాక్టీరియా జాతులవల్ల సంభవిస్తాయి. సిఫిలిస్ బాక్టీరియా మెలికలు తిరిగి వుంటాయి. కలరా బాక్టీరియా కామా (,) లాగా వుంటాయి. ఫంగసు వ్యాధుల్లో ముఖ్యమైనది తామర (Ring worm). మైక్రోస్కోపులో కూడా కనబడని జీవకణాలు వైరసులు మశూచి, పొంగు, గవదలు, జలుబు, పోలియో వైరసు వ్యాధులు.

### సర్జరీ సమస్య

ఆ రోజుల్లోనే సర్జరీ పెద్ద సమస్య అయింది. తప్పనిసరిగా శస్త్రచికిత్స జరిపితే, కోలుకోవలసింది పోయి చీముపట్టి, వాచి, ప్రాణాపాయం దాపురించేది. దానికి కారణం అంతవరకూ వెలుపలి వాతావరణానికి బహిర్గతం కాని శరీరాంతర్భాగాలు శస్త్రచికిత్స సమయాన ఆ పరిస్థితి నెదుర్కొంటాయి. అప్పుడు సూక్ష్మజీవులతో నిండిన గాలి సోకినా, పరిశుభ్రంగా లేని శస్త్ర పరికరాలు, సర్జన్ల చేతులు తగిలినా చీము పట్టడం జరుగుతుంది. మాంచెస్టరు నివాసి కాల్వర్ట్ (Calvert) ఆ రోజుల్లోనే మురికి గుంటల దుర్గంధం పోగొట్టడానికి కార్బాలికామ్లం వుపయోగించాడు. యీ సంగతి ఎడింబరో యూనివర్శిటీలో సర్జరీ ప్రొఫెసరు జోసెఫ్‌లిస్టర్ (Joseph lister)కి తెలిసింది. మొదటగా 1865 లో లిస్టర్ సజల కార్బాలికామ్లమును సర్జరీలో వుపయోగించాడు. సర్జనులు, నర్సులు ఆపరేషన్‌కు ముందు వారిచేతులు శస్త్ర పరికరాలు కార్బాలికామ్లమును కలిపిన నీళ్ళలో శుభ్ర పరచడం ప్రారంభించారు. దానితో ఆపరేషన్ తర్వాత చీముపట్టే కేసులు బాగా తగ్గిపోయాయి. లిస్టర్ పాశ్చర్‌కు ఉత్తరం వ్రాస్తూ "పలువురూ శ్లాఘిస్తున్న నా విజయానికి పునాదివేసింది మీరు. మీరెప్పుడు ఎడింబరో వస్తే, మా హాస్పిటల్‌కురండి. మీరు పంచిన విజ్ఞాన ఫలితంగా ఎందరు రోగులు ఆరోగ్యవంతులుగా యిళ్ళు చేరుకుంటున్నారో చూసి సంతోషిద్దురుగాని" అని వ్రాశాడు. కాని లిస్టరు క్రొత్త పద్ధతులు యూనివర్శిటీలో తోటి డాక్టర్లకు నచ్చలేదు. విద్యార్థులముందు లిస్టర్‌ను విమర్శించడం, ఎగతాళీ వాళ్ళ ధోరణైపోయింది. ఒక రోజు ఒక నర్సును "చేతులు బాగా కడుక్కున్నావా!" అని అడిగాడు లిస్టర్. ఆ నరసమ్మ చిరునవ్వులు చిలికిస్తూ "చేతులు కడుక్కుంటే చాలా, స్నానం చేసి పౌడరేసుకుని రానా" అని అడిగిందట. విసిగిపోయిన లిస్టర్ ప్రొఫెసరు పదవికి రాజీనామా యిచ్చి వేరేచోట ప్రాక్టీసు ప్రారంభించాడు తన 55 వ ఏట లండన్ డాక్టర్లు పరిహసించినా, తక్కిన దేశాల్లో తన పద్ధతులు బాగా ప్రచారం కావడం చూసి తృప్తిచెందాడు లిస్టర్. 30 ఏళ్ళు స్వంతప్రాక్టీసు చేసి తన 85 వ ఏట కన్నుమూశాడు లిస్టర్. వైద్యవృత్తికి ఎనలేని గౌరవం ఆపాదించి పెట్టాడు లిస్టర్.

(ఇంకా వుంది)

BE AN ACTIVE MEMBER


# FORTH MARKETING

143-01 HOLLY AVENUE
FLUSHING, NEWYORK - 11355

GROWERS ** WHOLESALERS ** RETAILERS
*of all Tropical Vegetables & Fruits*

FRESH VEGETABLES JUST PLUCKED FROM GARDEN AVAILABLE EVERY WEEK

DRUMSTICKS ••• PAPRI ••• EGG PLANT ••• BITTER GOUARD
LONG BEANS ••• WINTER MELON ••• CHINESE SQUASH
INDIAN SQUASH ••• PICKLE MANGOES
FRESH CURRY & CORRIANDER LEAVES
AND MANY MORE

**VISIT OUR STORE WHERE QUALITY COUNTS MORE AND COSTS LESS**

*Monday thro Friday : 9a.m. to 7 p.m.*
*Saturday, Sunday & Holiday : 9a.m. to 8p.m.*

We are just located adjacent to the
HINDU TEMPLE SOCIETY OF NORTH AMERICA

(718) 445-5700 Bus. (718) 353-7678 Res.

తిసవా నానూ అలాగె మొక్కలకి నీలుపోసి పెంచు కుంతాను'' అంది.

మనిషికి రకరకాల కోరికలుంటాయి. రాజికి చిన్నప్పటి నుంచీ ఇదో కోరిక. ఆకలి, నిద్రకంటే అంటు మొక్కలు పెంచటం రాజికి ముఖ్యమయింది.

అంటుకోసం ఓ పగిలిపోయిన గోలెం ఎవరినో అడిగి సంపాదించింది. పగిలిన ముక్కల్ని ఓ తాడుతో దగ్గరగా కట్టి దానిలో మట్టిపోసి రడీగా వుంచింది.

రాత్రి నిద్రైనా పోయిందో లేదో తెల్లారి పనిలో కెల్తానే అంటుకోసం నీలవేణమ్మను అడిగింది. ''అబ్బా! చంపుతున్నావె రాజి. అదిగో అక్కడుంచాను వెళ్ళినపుడు తీసుకెళ్ళు''అని...చూపించింది నీలవేణమ్మ.

అంటును తెరిపారా చూసింది రాజి.

''ఎండిపోయిందమ్మగోరు'' అంది

బొడ్డు కూర్మారావు



''మరేం బాధలేదు లేవె- బాగానే బతుకుతుంది. ఒకవేళ బతక్కపోతే అప్పుడు కొత్త అంటు కట్టిస్తాలె'' అంది నీలవేణమ్మ.

''అమ్మా! ఎలగా ఇస్తన్నారు. ఇల్లీ అంటు బాగున్నాది ఇయ్యండమ్మ'' అంది. ప్రక్కనున్న మంచి అంటును చూపించి.

